# ఆదిలాబాద్ జిల్లా లోని, వివిధ మండలాల, గ్రామాల, రెడ్డి సంఘము క్యాలెండర్ ఆవిష్కరణ

గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 4 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లాలోని, వివిధ మండలాలు మరియు గ్రామలైనటువంటి, తాంసి, వాగపూర్, ఉంబ్రి, వడూర్, కాఫ్రి, అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో, 2026 రెడ్డి సంక్షమ సంఘము క్యాలెండర్ ని ఆవిష్కంచడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో రెడ్డి సంక్షమ సంఘము కార్యవర్గ సభ్యులు, అడ్డి భోజరెడ్డి, చిలుకూరి సురేందర్ రెడ్డి, కంది గోవర్ధన్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, డాక్టర్ రాజారెడ్డి, రెడ్డి సంఘము లోని వివిధ రాజకీయ పార్టిలకు సంబందించిన నాయకులు పాల్గొన్నారు.



# కుమారి గ్రామాన్ని సందర్శించిన - ఎంపీ జి.నగేష్

నేరడిగొండ జనవరి 04 నిజం న్యూస్, ప్రతినిధి : నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో ఆదిలాబాద్ జిల్లా ఎంపీ గోడెం నగేష్ గ్రామాన్ని సందర్శించి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్నను, ఉప - సర్పంచ్ ఆడెపు. రవి ని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ నగేష్ మాట్లాడుతూ, బిజెపి పార్టీ నాయకులు చిన్ననాటి స్నేహితుడైన పివి. రమణ తో మాట్లాడుతూ, తన అయామ్ లో గ్రామానికి చేసిన పలు అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ఎంపీ ఎలక్షన్లో కుమారి గ్రామపంచాయతీ నుండి బిజెపికి అధిక ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు కూడా కుమారి గ్రామపంచాయతీ నుండి ఎప్పుడు కూడా అధిక మెజార్టీతో నన్ను గెలిపించారు.అని గ్రామానికి మరిన్ని నిధులను కూడా ఇస్తానని హామీ ఇచ్చారు.నేను మాటిస్తే తప్పకుండా నెరవేరుస్తానని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. కుమారి గ్రామ బిజెపి



కార్యకర్తలు గ్రామంలో గల పలు సమస్యలను పరిష్కరించాలని ఎంపీ గోడెం నగేష్ కు తెలియజేశారు. ఇందులో పివి రమణ, చంద్ర విట్టల్, ఓర్స వినోద్, ఎగ్గిడి నారాయణ, పి. దమ్మయ్య, పీవీ.శ్రీకాంత్, మంగలి. శ్రీకాంత్ ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న సామ రూపేష్ రెడ్డి

గుడిహత్నూర్, బేలా జనవరి 4 (నిజం చెపుతాం ప్రతినిధి)అనుకోని ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తికి మంజూరైన ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష రూపాయల ను వారి కుటుంబ సభ్యులకు అందజేసి యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు.బేల మండలంలోని మశాల బి గ్రామానికి చెందిన ఆడే సంగీత భర్త అయినా ఆడే హుసేన్ గత మూడు నెలల క్రితం ప్రమాదవశత్తు చికిత్స పొందుతూ మరణించారు.సామ రుపేష్ రెడ్డి బీద కుటుంబాన్ని గుర్తించి హుసేన్ పేరు మీద సంవత్సరానికి 5,000 రూపాయలు ఎల్ఐసి పాలసీ ఏజెంట్ గౌకార్ సంజయ్ దగ్గర కట్టడం జరిగిందన్నారు.ఆడే హుసేన్ పేరు మీద సంవత్సరానికి 5,000 రూపాయల పాలసీ తీయడంతో అతని మరణాంతరం నామిని అయిన భార్య సంగీతకు శనివారం లక్ష రూపాయల క్లెయిమ్ అయినందున అందజేసి ఉదాహరణ చాటుకున్నారు. ఇంతటి సహకారాన్ని అందించిన సామ రుపేష్ రెడ్డికి బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తన వంతుగా హుసేన్ కుటుంబానికి గతంలో నిత్యవసరాల సరుకులు కూడ సహాయం చేయడం జరిగిందన్నారు.ఆ కుటుంబానికి ఏదైనా పాలసీ



తీయాలని ఆలోచనతో వెంటనే అతని పేరు మీద ఐదు వేల రూపాయల పాలసీ స్వంత నిధులతో తీయడం జరిగిందని,ప్రమాదవశాత్తు ఆయన మృతి చెందడంతో వారికి ఈ డబ్బులు అందజేయడం జరిగిందని అన్నారు.ఆయన వెంట గూడ సర్పంచ్ గోడే అవినాష్,సదల్ పూర్ సర్పంచ్ మంగేష్,మశాల బి సర్పంచ్ గోవింద్,మాజీ జెడ్పిటిసి రాందాస్,కిసాన్ కాంగ్రెస్ బేల మండల అధ్యక్షుడు గన్ శ్యామ్,ఈశ్వర్,సాంగిడి వార్డ్ మెంబర్ గెడం సతీష్ తదితరులు ఉన్నారు.

# ఇంధన్ పల్లి పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న అటవీశాఖ అధికారులు!!

జన్నారం,జనవరి 04,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఇంధన్ పల్లి అటవీ పరిధిలో గల ఇసుకను శనివారం అనగా రోజున ఎఫ్డీవో జన్నారం కు అందిన సమాచారం మేరకు ఇంధన్ పల్లి సెక్షన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా రెండు ఇసుక ట్రాక్టర్లను ను పట్టుకున్నట్లు ఇంధన్ పల్లి ఎఫ్ఆర్వో లక్ష్మనారాయణ తెలిపారు.అటవీ ప్రాంతంలోని ఎకో సెన్సిటివ్ జోన్ లో ఇసుక రవాణా చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా కలప అక్రమ రవాణా చేసేవారి పైన,వన్యప్రాణుల ను వేటాడే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలప,ఇసుక అక్రమ రవాణా చేసే వారి గురించి సమాచారం అందించాలని,అదేవిధంగా వన్యప్రాణుల వేటగాళ్ల సమాచారం కూడా ఇవ్వాలి అని సమాచారం ఇచ్చినవారి




వివరాల్ని గోప్యంగా ఉంచుతామన్నారు.పట్టుకున్న వారిలో ఎఫ్ఎస్ఓ లు రాజేశ్వర్,శ్రీనివాస్,ఎఫ్బీఓలు తన్వీర్ పాషా మరియు బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

నేరడిగొండ జనవరి 04 నిజం న్యూస్, ప్రతినిధి :నేరడిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మండల నలుమూలల నుండి ప్రజలు హాజరువ్వడంతో భారీ స్పందన వచ్చింది. ఉదయం 9 గంటల నుండే ప్రజలు శిబిరానికి చేరుకున్నారు. డాక్టర్ మధుసూధన్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక రెడ్డి, డాక్టర్ ప్రత్యుష లు శిబిరానికి వచ్చిన వారందరిని పరీక్షంచి, ఉచితంగా మాత్రలు, మందులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరానికి దాదాపు 359 మంది హాజరవ్వడం జరిగింది. కార్యక్రమం ఇంతలా విజయవంతం కావడానికి కృషి చేసిన 32 గ్రామపంచాయతీల సర్పంచ్, ఉపసర్పంచ్ లకు, యువకులకు సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ గ్రామపంచాయతీ ఉప - సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, వార్డు




సభ్యులు చాతల ధనుంజయ్, సముద్రాల రతీష్, కొప్పుల దినేష్, యువకులు రాం సింగ్, మనోజ్, రవి, సుందర్ సింగ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జన్నారం పోలీసులు!!

జన్నారం,జనవరి 04,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మరణించన హోంగార్డు రాములు కుటుంబానికి జన్నారం పోలీసు సిబ్బంది 30,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం వారి నివాసానికి వెళ్లి స్థానిక ఎస్సై గొల్లపెల్లి అనూష చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..రాములు నాయక్ చేసిన సేవలు గుర్తు చేస్తూ మీ కుటుంబానికి పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఉమేష్ కుమార్,కానిస్టేబుల్,హోంగార్డు లు సురేష్,తిరుపతి,వెంకటేష్,ఇర్ఫాన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంగళవారం చేపట్టే ఆదిలాబాద్ బంద్ని విజయవంతం చేయాలి

గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 4 (నిజం చెపుతాం ప్రతినిధి)వ్యవసాయ రైతులను యిబ్బందులకు గురి చేస్తున్న సి ఏం రేవంత్ రెడ్డి పర్యటన ను అడ్డుకుంటామని, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు, ఆదివారం జిల్లా బి అర్ ఎస్ పార్టి కార్యాలయం లో మాజీ మంత్రి జోగు రామన్న, పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆదిలాబాద్ బంద్ లో ప్రతి ఒక్కరు సంపూర్ణ మద్దతు యివ్వాలని, ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు, సోయబీన్ కొనుగోళ్ల విషయం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులతో అటలా డుకుంటున్నాయని, ఇలాంటి తరుణం లో, బి అర్ ఎస్ పార్టి రైతులకు అండగా ఉంటుందని, పూర్తి న్యాయం జరిగేంత వరకు, వారికి అండగా ఉ



ంటామని తెలిపారు, ఈ కార్యక్రమం లో బి అర్ ఎస్ జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

# నిర్మల్ జిల్లా నూతన కోర్టు భవనాల నిర్మాణ భూమి పూజ





జనవరి 4 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. హైకోర్టు న్యాయ మూర్తులు సుజన, లక్ష్మణ్, నర్సింగ్ రావు, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు పాల్గొన్నారు.కోర్టు భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి సుజన కోర్కె. కోర్టులను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయ సేవలు అందించడం సులభతరం అవుతుందని హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్ పేర్కొన్నారు.కోర్టులు ఆధునీకరణ చెందడం ద్వారా, అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సమాజానికి న్యాయ సేవలు మెరుగ్గా, త్వరితగతిన అందించడానికి వీలు కలుగుతుందని హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు అన్నారు.నూతన జిల్లా కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు న్యాయవాదులకు ఎంతో లాభం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లాలో ఉన్న పెద్దలు నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అన్నదానం మహాదానం

గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 4 2026 (నిజం చెపుతాం ప్రతినిధి) ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి, పేద రైతు కుటుంబం లో పుట్టి స్వయం కృషితో ఎదిగారు. పేదల కడుపు నింపాలన్న పెద్ద మనస్సుతో మూడేళ్ల కిందట చేపట్టిన నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విరామంగా సాగుతోంది. అమెరికా నుండి ఆదిలాబాద్ కు వచ్చిన తర్వాత కేఎస్ఆర్ ఫౌండేషన్ ను స్థాపించి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవా భవన్ లో ప్రతిరోజూ ఎంతోమంది ఆకలి తీర్చుతూ నిత్యాన్నదాత గా ప్రశంసలు అందుకుంటున్నారు. అన్నిదానాల్లో కెల్లా ఆకలి తీర్చే అన్నదానం గొప్పదన్న ఆలోచనతో ఇంత మంచి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నిత్యాన్నదాన క్షత్రానికి ప్రతీ రోజు పరిసర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో వచ్చి భోజనం




చేస్తున్నారు. ఒక మంచి ఆలోచనతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కంది శ్రీనివాస రెడ్డి ని, జిల్లా ప్రజలు నిండు మనస్సుతో అభినందిస్తున్నారు.

# ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన, - ఆడే గజేందర్

నేరడిగొండ జనవరి 04నిజం న్యూస్, ప్రతినిధి: ఈ రోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా మరియు బోథ్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అలాగే పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాల పరిష్కారంపై చర్చించారు.



# కిసాన్ సమ్మన్ నిధి పెంపు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జనవరి 4 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాంఆదివారము రోజున లోకేశ్వర్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వాణిశ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కిసాన్ సమ్మాన్ నిధి 6000/- నుండి 10000/- పెంచినందుకు గాను పాలాభిషేకం చేయడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు సంక్షమం కోసం కిసాన్ సమ్మాన్ నిధితో పాటు కిసాన్ క్రెడిట్ కార్డు మరియు పంటల బీమా పంట యొక్క ధరలు పెంచడం రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతులకు నేరుగా పంట ఉత్పత్తి పెంచడం మరియు ప్రధాన మంత్రి జన్ ఉర్వరక్ పరియోజన ద్వారా ఎరువుల సబ్సిడీ ఇవ్వడం మరియు గోదాముల ఏర్పాటు ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఆహార విలువ ఆధారిత ఉత్పత్తులు చేపట్టి మార్కెటింగ్ కల్పించడం వ్యవసాయ ఉత్పత్తులను అపెడ ) ద్వారా విదేశాలకు ఎగుమతిని ప్రోత్సహించడం కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖల ద్వారా మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా రైతులను రాజుగా చేయడం రైతే రాజు అని ప్రోత్సహిస్తూ రైతు సంక్షమానికి




పెద్దపీట వేయడం జరుగుతుంది. కిసాన్ సమ్మన్ నిధితో పాటు పంట కొనుగోళ్లలో దళారి లేకుండా రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టుతూ రైతులకు అండగా నిలబడినందుకుగాను ఈరోజు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రమేష్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మండ శ్రీధర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిన్నారావు మండల అధ్యక్షుడు బొడికె సాయన్న అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ బ్ కుమార్ కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ దోమల భోజన్న మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం రాజశేఖర్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కైరీ శ్రీకాంత్ గౌడ్ సాయికుమార్ సునీల్ జాదవ్ మరియు రైతులు సాయన్న కేతిడి గంగారెడ్డి రాజురా రైతులు పాల్గొనడం జరిగింది.

# మిలినియర్ మైండ్ సెట్ అలవర్చుకోండి: కల్పన లా ఆఫ్ అట్రాక్షన్ కోచ్

సోమాజిగూడ, జనవరి 4(నిజం చెప్తాం): హైదరాబాద్ నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలో లో జరిగిన మిలినియర్ మైండ్ సెట్ లా అఫ్ అట్రాక్షన్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు ప్రముఖ లా అఫ్ అట్రాక్షన్ శిక్షకులు కల్పన గారు ఈ కార్యక్రమంలో మిలినియర్స్ ఎలా మారాలి? డబ్బుని ఎలా ఆకర్షించాలి? లా అఫ్ అట్రాక్షన్ అంటే ఏమిటి? మన జీవితంలో లా అఫ్ అట్రాక్షన్ ప్రాధాన్యత ఏమిటి? మన నిజ జీవితంలో ఈ విధంగా మన లక్ష్యలను సాధించుకోవాలి అనే అంశంపైన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కల్పన సభ అధ్యక్షత వహించగా ప్రముఖ సెలబ్రిటీ డాక్టర్ చిట్టో రాజేష్, దర్శకులు కాచిడి గోపాల్ రెడ్డి, నాయకులు విశ్వం ఉరుమల్ల అబ్దుల్ షుకుర్, ప్రముఖ యూట్యూబ్ నవీన్ పట్నాయక్, శింబు యూత్ లీడర్ తో పాటు 100 మంది ప్రముఖ వ్యాపారవేత్తలు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా శిక్షణ



తరగతులు నిర్వహిస్తామని కల్పన తెలిపారు. భవిష్యత్ లో కల్పన గారు నిర్వహించబోయే లా ఆఫ్ అట్రాక్షన్ తరగతులకు తెలంగాణ బిజినెస్ మెన్, వృత్తి నిపుణులు మరియు ఆశావహులు సంప్రదించవలసిన వివరాలు...కల్పన లా ఆఫ్ అట్రాక్షన్ కోచ్ తెలంగాణ రాష్ట్రం అబిడ్స్.

# సోలార్ విద్యుత్ కోసం మాడ్గుల మండల కేంద్రంలో ఇంటింటి సర్వే

**- ఉప సర్పంచ్ శరత్ రెడ్డి,మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్...**

మాడ్గుల జనవరి 04 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రములో ఇంటింటికి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ఇటీవల మాడ్గుల మాజీ ఎంపిపి,పిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డి పల్లి మాదిరిగా అత్తగారి ఊరైన మాడ్గుల మండల కేంద్రములో ఇంటింటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు కార్యక్రమాన్ని మంజూరు చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా ముఖ్యమంత్రి సీఎంఓ, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మాడ్గుల మండల కేంద్రంలో సోలార్ విద్యుత్తు సర్వే ప్రారంభించారని వారు అన్నారు. మాడుగుల మండల కేంద్రాన్ని విద్యుత్తు రహిత గ్రామంగా,సోలార్ పవర్ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ,సూదిని రాంరెడ్డికి, పెద్దలు పద్మారెడ్డికి,మనోహర్ రెడ్డికి,ఈ సందర్భంగా మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,ఉప



సర్పంచ్ శరత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ మన మాడ్గుల అల్లుడు ముఖ్యమంత్రి కావడం ఎంతో గర్వకారణం అని మాడ్గుల అన్ని రంగాల్లో అనేక రకాలుగా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి జనవరి 4 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్ ) శేర్లింగంపల్లి నియోజకవర్గం శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయం ప్రారంబోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అరకపూడి గాంధీ తో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరగడంలో వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని, రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అభివృద్ధి కోసం నిరంతరం కృషి



చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీని మరొకసారి హత్య చేసిన పాలకులు

**- వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు సంచలన వ్యాఖ్య**

మఠంపల్లి మండలం జనవరి 4 నిజం చెపుతాం న్యూస్ రూరల్ మఠంపల్లి మండలం కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య మహిళా సమైక్య జిల్లా పరిషత్ ప్రెసిడెంట్ లక్ష్మి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో గాంధీజి పేరు తీసివేసి బిజెపి మరోసారి మహాత్మా గాంధీజీని హత్య చేశారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు సంచలన వ్యాఖ్యలు చేసినాడు గతంలో జన సంఘ అధినేత నాదూరం గాడ్సే గాంధీజీ ఒకసారి హత్య చేస్తే దాని అనుబంధం సంఘం నేడు మరొకరు జాతీయ ఉపాధి హామీ పథకం లో గాంధీ పేరు తీసివేసి మరొకసారి హత్య చేశారని వారు ఆరోపించారు మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా ఓతమిచ్చిందని కానీ నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలను మధ్యతరగతి ప్రజలను కార్పొరేట్ సంస్థలకు దారి దత్తం చేసేలా కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని దీనిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు మహాత్మా గాంధీ జాతి ఉపాధి పథకం ఆనాడు యూపీఏ వన్ ప్రభుత్వ హయములో వామ పక్షలు ఒత్తిడి మేరకు కామన్



మినిమం ప్రోగ్రాం లో భాగంగా తీసుకువచ్చిందని అన్నాను మహాత్మా గాంధీ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయులు కాబట్టి ఆయన పేరు మీద ఈ పథకం ఆనాడు ప్రారంభించినారు అని గుర్తు చేశారు గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం దేశంలో అమలవుతుందని రాష్ట్రంలో ఈ పథకం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ 90 శాతం మందికి లబ్ధి చేకూరుతుందని అందులో 52 శాతం మహిళలు ఉండాలని ఇప్పుడు కొత్తగా కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెచ్చిన చట్టం వల్ల 10 దినాలు తగ్గిపోతాయని యాంత్రికరణ పెరుగుతుందని అందువల్ల ఈ పథకాన్ని గతంలో మాదిరిగా యధాతధంగా కొనసాగించాలని వారుడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు

# దాతల సహకారంతో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు

పెన్ పహాడ్ జనవరి 4 (నిజం చెప్తాం న్యూస్) :మండల పరిధిలోని పొట్లపాడు గ్రామంలో నాలుగు ఐదు వార్డుల్లో దాతల సహకారంతో స్తంభాలకు ఎల్ఈడి లైట్లు వేయడం జరిగింది .ఇట్టి ఎల్ఈడీ లైట్లకు కీర్తిశేషులుఎడవెల్లి అప్పారెడ్డి ,భార్య ఎడవెల్లి అనసూయమ్మ కుమారుడు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, షేక్ మదర్ హుస్సేన్ కుమారుడు షేక్ బాబర్, కీర్తిశేషులు ఎడవెల్లి సంజీవరెడ్డి కుమారుడు ఎడవెల్లి అఖిల్ రెడ్డి , ముందుకొచ్చి 1,50,000 వ్యయంతో 100 లైట్లు వేయడం



జరిగింది.గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన దాతలు అందరికీ ఎస్విఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేకపోతుల చిన్న లింగయ్య, ఉప సర్పంచ్ గంగారపు సురేష్, ఎల్గంల యాదగిరి, రామినేని నవీన్ మేకపోతుల, నవీన్, నారాయణ శ్రావణ్ రెడ్డి షేక్ సిద్దు, షేక్ జాన్మియా, అంకం వెంకన్న, అవిరేసి ప్రవీణ్, మేకపోతుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో ముదిరాజ్ నాయకులకు ఘన సన్మానము

**- నిర్మల్‌లో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన సభ**

జనవరి 4 :(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ పట్టణంలో ఈరోజు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఘన సన్మాన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆర్కే ఫంక్షన్ హాల్, శివాజీ చౌక్, నిర్మల్ లో జరిగింది. గ్రామస్థాయి నుంచి ప్రజాసేవలో విశేష కృషి చేస్తున్న ముదిరాజ్ ప్రజాప్రతినిధుల సేవలను గుర్తించి ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా డాక్టర్ వాకిడి శ్రీహరి ముదిరాజ్, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సభకు నిర్మల్ జిల్లా ముదిరాజ్ కోర్ కమిటీ ఆహ్వానం మేరకు జిల్లాలోని పలువురు ముదిరాజ్ ప్రజాప్రతినిధులు హాజరై సన్మానం స్వీకరించారు.

సన్మానం పొందిన వారు:
అనంతపేట్ గ్రామ ఉపసర్పంచ్ రాములు
మీనా సంతోష్
సిరిపెల్లి దత్తు వై. రవి
బోనాల నరేష్
యాటగారి గంగయ్య
పాతర్ల నరేష్







గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షమం కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజ ఐక్యతను బలోపేతం చేస్తూ అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# ఖేల్ కుద్ మహోత్సవ్ విజేతలకు బహుమతి ప్రదానం





**- గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించే మనోధైర్యం యువతలో పెంపొందాలి: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

జనవరి 04:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యాపీఠం, హైదరాబాద్ తెలంగాణ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన విభాగ్ స్థాయి ఖేల్ కుద్ మహోత్సవ్ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞత ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు.క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం కూడా పెంపొందుతుందని పేర్కొన్నారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు దారితీయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు.మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతూ, క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని యువతకు హితవు పలికారు.ఇలాంటి క్రీడా కార్యక్రమాలు విద్యార్థులను క్రమశిక్షణ గల, బాధ్యతాయుతమైన మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.

# భారతదేశంలో అత్యంత ఆశాజనకమైన డోలెరా


శేరిలింగంపల్లి, జనవరి 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రాయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ డైరెక్టర్లు. సురక్షతమైన, ప్రణాళికాబద్ధమైన,అధిక- ఆర్ ఓ ఐ రియల్ ఎస్టేట్ పెట్టుబడి కోసం భారతదేశంలో అత్యంత ఆశాజనకమైన గమ్యస్థానాలలో ఒకటిగా డోలెరాను పరిచయం చేయడం ప్రదర్శించడం అనే స్పష్టమైన ఉద్దేశ్యంతో ఈ కొత్త ప్రాంతంలో మేము ఇక్కడ ఉన్నందుకు సంతోషిస్తున్నాము. దీర్ఘకాలిక నగర అభివృద్ధి విలువ ఆధారిత వృద్ధిని విశ్వసించే రియల్ ఎస్టేట్ నిపుణులు, డెవలపర్లు పెట్టుబడిదారులతో కనెక్ట్ అవ్వడమే మా దృష్టి. డోలెరాలోని యాక్టివ్ నాన్-యాక్టివ్ జోన్‌లలో జాగ్రత్తగా ఎంచుకున్న అవకాశాల ద్వారా, రాయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ యాక్టివ్ మరియు పాసివ్ ఇన్వెస్టర్లకు పారదర్శక, సురక్షతమైన భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పెట్టుబడి ఎంపికలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈరోజు మా సందర్శన బాధ్యతాయుతమైన అభివృద్ధి, సమాచార పెట్టుబడి భవిష్యత్తు కోసం స్మార్ట్ సిటీలను నిర్మించడం పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.పెపర్ల అశోక్ (సౌత్ కోఆర్డినేటర్) ,మట్టా రమేష్ (గ్లోబల్ కోఆర్డినేటర్) , స్నేహ పాండా (బ్రాండ్ ప్రమోటర్) , గోపీ కృష్ణ (రెవెన్యూ డిపార్ట్‌మెంట్ - హైద్) , శ్రీ లష్మణరావు (సాఫ్ట్‌వేర్ ఉద్యోగి) శ్రీ శశాంక్.





# అంబేద్కర్ విగ్రహం ఎస్సీ కమిటీ హాల్ మరచిన ప్రజా ప్రతినిధులు

**- దళితుల సమస్యల పట్ల స్పందించని ప్రజాప్రతినిధులు**
**- ఆవేదన వ్యక్తం చేస్తున్న మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజు**



భద్రాచలం జనవరి 04నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఏఎంసీ కాలనీలో చీకటి దశమ్ బాబు అధ్యక్షతన నిర్వహించినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజు పాల్గొని మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా గడుస్తున్న ఇప్పటి వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. దీనికి బాధ్యులు ఎవరు అని ఆయన ప్రశ్నించారు.ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆరు సంవత్సరాలుగా నిర్మాణం కాక శిథిలావస్థ కు చేరిందని, చెత్త చదరంతో ముళ్ళకంపలతో అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రపంచ జ్ఞాని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విషయంలో ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఎంపీ,పట్టించుకోవట్లేదనీ, ఏజెన్సీలో దళితులను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని, దళితుల అభ్యున్నతి కృషి చేయడంలో విఫలం చెందారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు శాంతి రాజు,బర్ల రామకృష్ణ, కుషిని శ్యామ్ రాజు, యేసు, కొంగ, దిలీప్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోవ తరగతి 2001 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



నేరేడుచర్ల, జనవరి 4/నిజం చెపుతాం న్యూస్:పీఎంశ్రీ.జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల ఆదివారం నేరేడుచర్ల 2000--2001 పదోతరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలనందు ఆత్మీయ సమ్మేళనం 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం నిర్వహించి బాల్య స్మృతులను ఆనందోత్సాహతో గుర్తు చేసుకుంటూ గడిపారు నాటి ప్రధా నోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి ఉపాధ్యాయులు పి. చంద్రరెడ్డి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు తమ ఉన్నతకి కారణమైన పాఠశాల మౌలిక వసతుల కల్పనకు తమవంతు సహకరిస్తామని తెలిపారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిహెచ్ నాగయ్య పిల్లలమర్రి నరేష్ చందమల్లసురేష్ ఇంజమూరి సైదులు చిన్న సైదులు నాగేశ్వరరావు వగ్గు రవి వీరయ్య ఎల్ రవి జి రాంబాబు జనార్ధన్ మేడి శేఖర్ బచ్చలకూరి అరుణశ్రీ శాంతి సరిత మంగతాయారు విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రాముడికి పంచామృత అభిషేకాలు



నేరేడుచర్ల, జనవరి 4/నిజం చెపుతాం న్యూస్: శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా ఆదివారం నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామనరసింహ తేజ, వెద పండితుడు నరసింహల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం స్వామివారికి అర్చన, విశేష పంచామృత అభిషేకాలు నీరాజనం మంత్రపుష్ప కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై 20 వ పాశురం పఠించి, ఆలయ ఆవరణలోని మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెూమగుండంలో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞం చేశారు, ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ మధుసూదన్, రాచకొండ నాగ మాధవరావు, ప్రముఖ వ్యాపారవేత్త మిర్యాల ప్రసాద్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, మాశెట్టి సైదయ్య, గెల్లి రాంప్రసాద్, ఉమ్మడి సైదిరెడ్డి, సైదాచారి, గెల్లి లక్ష్మనారాయణ, గరిణె వాసు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి



హుజూర్ నగర్ జనవరి 4 నిజం చెపుతాం న్యూస్ -సీనియర్ అసిస్టెంట్ రామారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కు వినతి పత్రం అందజేసిన 14 వ వార్డు సీపీఎం నాయకులుఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రామారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగి పోకుండా గతంలో ఉన్న విధంగా ఓటర్ల జాబితా ను కొనసాగించాలని అదేవిధంగా ఈ వార్డు నుండి వేరే వార్డులకు వెళ్లిన ఓటర్ల జాబితాను తక్షణమే సవరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో 14 వ వార్డు 4 శాఖ కార్యదర్శి రేపాకుల వీరస్వామి,సహాయ కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ కొమ్మయోన,ఇందిరాల నరసింహారావు,ఇందిరాల నరేష్, జడ సాయి, జడ రవి,ఇందిరాల రాజేష్, రేపాకుల నవీన్, ఇందిరాల శివ, శివ గోపి తదితరులు పాల్గొన్నారు


# నకిలీ ఫార్మసీలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి

**- డ్రగ్ ఇన్స్పెక్టర్ల ద్వారా విస్తృత తనిఖీలు అత్యవసరం**

**- (ఏ ఎం ర్) ముప్పుపై ప్రవీణ్ బొమ్మెర హెచ్చరిక**

**- శేర్లింగంపల్లి జనవరి 4 ఆదివారం**






( నిజం చెపుతాం న్యూస్ ) ఫార్మసిస్ట్ లేని ఫార్మసీ లతో ప్రజారోగ్యం ప్రమాదంలో ఉందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని నిశ్శబ్దంగా,తీవ్రంగా దెబ్బతీస్తున్న అత్యంత ప్రమాదకర సమస్య యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏ ఎం ర్) అని, దీనికి ప్రధాన కారణం ఫార్మసిస్ట్ లేకుండా నడుస్తున్న ఫార్మసీలు మరియు హాస్పిటల్ ఫార్మసీలే అని కామారెడ్డి ఉ నిజామాబాద్ ఫార్మసిస్ట్స్ సంక్షేమ సంఘం (=వస్త్రఃం. చీశీ. 370/12) అధ్యక్షుడు, సీనియర్ ఫార్మసిస్ట్ ప్రవీణ్ బొమ్మెర అన్నారు.

తెలంగాణలో సుమారు 90 శాతం వరకు మెడికల్ షాపులు అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ లేకుండా నడుస్తున్నాయన్నది కఠినమైన వాస్తవం అని ఆయన తెలిపారు. ఫార్మసీలు కేవలం వ్యాపార కేంద్రాలు కావని, ముఖ్యంగా గ్రామీణ మరియు చిన్న పట్టణ ప్రాంతాల్లో అవే ప్రజలకు మొదటి ఆరోగ్య సంప్రదింపు కేంద్రాలు అని స్పష్టం చేశారు.

ఫార్మసిస్ట్ లేకుండా నడిచే ఫార్మసీల్లో అర్హత లేని వ్యక్తులు మందులు విక్రయిస్తూ, యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్‌కిల్లర్స్‌ను విచక్షణ లేకుండా ఇస్తున్నారని తెలిపారు.

మందుల మోతాదు, వాడే వ్యవధి, దుష్ప్రభావాలపై ఎలాంటి కౌన్సెలింగ్ లేకపోవడం వల్ల స్వయంఔషధ వినియోగం ప్రమాదకరంగా పెరుగుతోందని హెచ్చరించారు.

యాంటీబయాటిక్స్‌ను అవసరం లేని పరిస్థితుల్లో వాడటం, పూర్తి కోర్సు పూర్తిచేయకుండా మానేయడం, డాక్టర్ సూచన లేకుండా తీసుకోవడం వల్ల బ్యాక్టీరియా మందులకు లొంగని స్థాయికి చేరుతోందని పేర్కొన్నారు.

ఈ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏ ఎం ర్) కారణంగానే ప్రజల్లో 'సూపర్‌బగ్స్'గా పిలువబడే, మందులకు లొంగని ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఏర్పడుతోంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ఓ ) కూడా ఏ ఎం ర్ ను ప్రపంచవ్యాప్తంగా టాప్ 10 ప్రజారోగ్య ముప్పుల్లో ఒకటిగా గుర్తించిందని ఆయన గుర్తు చేశారు.

ఫార్మసిస్ట్ పర్యవేక్షణ లేకుండా స్టెరాయిడ్స్, పెయిన్‌కిల్లర్స్ దుర్వినియోగం వల్ల మూత్రపిండ వైఫల్యం, కాలేయ నష్టం, దీర్ఘకాలిక సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నారని తెలిపారు. ఇవన్నీ నిశ్శబ్దంగా జరుగుతున్న ప్రజారోగ్య నష్టమని అన్నారు.

అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ మందుల సురక్షిత పంపిణీ, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం నివారణ, రోగులకు సరైన కౌన్సెలింగ్, అవసరమైనప్పుడు డాక్టర్ వద్దకు రిఫర్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రిస్క్రిప్షన్ తర్వాత ఫార్మసిస్ట్ కౌన్సెలింగ్ ఐచ్ఛికం కాదు ఉ తప్పనిసరి అని స్పష్టం చేశారు.

ఫార్మసీ చట్టం, 1948 మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం ప్రకారం మందులు పంపిణీ చేసే ప్రతి ఫార్మసీలో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ భౌతికంగా హాజరుండాల్సిందే అని చట్టాలు స్పష్టంగా చెబుతున్నాయని, కానీ చట్టాల అమలు లోపం వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని ప్రవీణ్ బొమ్మెర అన్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి:

నకిలీ ఫార్మసీలపై కఠిన చర్యలు తీసుకోవాలని

ఫార్మసిస్ట్ లేకుండా నడుస్తున్న మెడికల్ షాపులు, హాస్పిటల్ ఫార్మసీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్ల ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహించాలని

ప్రతి ఫార్మసీలో అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ సేవలు తప్పనిసరిగా అందేలా చూడాలని

ఆయన డిమాండ్ చేశారు.

ప్రజలకు నాణ్యమైన మందులు, సురక్షిత సేవలు అందాలంటే ఫార్మసిస్ట్ పాత్ర అనివార్యమని, ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఫార్మసిస్ట్స్ సంక్షేమ సంఘం ప్రజాసేవగా నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.

# తెలంగాణలో ఈ నెల11న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్?

**- రెండు వారాల్లో 125 మున్సిపాలిటీలకు ఎలక్షన్స్**

**- రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం**

**- ఈ నెల 25వ తేదీ నాటికి ఎన్నికలు పూర్తయ్యే ఛాన్స్**




తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 11వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 125 మున్సిపాలిటీల్లో పాలక వర్గాల గడువు ముగియడంతో, అక్కడ వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుండి కేవలం రెండు వారాల వ్యవధిలోనే పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పై అధ్యయనం చేస్తున్న డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ కమిషన్ నివేదిక అందిన వెంటనే ఏయే స్థానాలను ఏ వర్గాలకు కేటాయించాలో నిర్ణయిస్తారు. రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా రిజర్వేషన్లు కేటాయించడమే ఈ కమిషన్ ప్రధాన ఉద్దేశం.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే, ఈ నెల 25వ తేదీ నాటికి మొత్తం ప్రక్రియను ముగించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకవేళ 11న నోటిఫికేషన్ వస్తే, నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ మరియు ప్రచారానికి తక్కువ సమయం కేటాయించి, నెలాఖరు లోపు కొత్త పాలక వర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల స్థానిక సంస్థల్లో పాలన గాడిలో పడటమే కాకుండా, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమై ఉంది

# తెలంగాణలో అరాచక పాలన, కుంటు పడుతున్న ప్రగతి

**- చల్లా శ్రీలత రెడ్డి**



హుజూర్ నగర్ జనవరి 4 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా హుజూర్ నగర్ బిజెపి పట్టణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలత రెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా శ్రీమతి చల్లా శ్రీలత రెడ్డి గారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ప్రజా ఆశీర్వాదంతో భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ మున్సిపాలిటీలో అన్ని వార్డులలో పోటీ చేస్తుందని అలాగే హుజూర్ నగర్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరవేస్తామని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాల పాలన గురించి మాట్లాడుతూ గతంలో వారు ఇచ్చిన హామీలులో ఒక్కటంటే ఒక్కటైన పూర్తిగా అమలయిందా, పట్టణంలో కనీసం ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లుని ఇచ్చారా అని ప్రశ్నించారు. అలాగే పట్టణంలో నిత్యము రోజు వందల మంది ప్రయాణం చేసేటువంటి బస్టాండ్ ని కనీసం పట్టించుకునే దిక్కేలేదని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని అదేవిధంగా పట్టణంలో చాలా రకాల అభివృద్ధి పనులన్నీ ఆగిపోయాయని స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు ఆయన పదవీ కాపాడుకోవడం పైనే దృష్టి పెట్టి హుజూర్ నగర్ ని గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా మునిసిపాలిటీకి వచ్చే నిధులన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం నుంచే వచ్చేవని కాబట్టి హుజూర్ నగర్ పట్టణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వం పని చేయాలి అంటే ప్రశ్నించే ప్రతిపక్షం కూడా ఉండాలనే ఆలోచనతో పట్టణ ప్రజలందరూ కూడా భారతీయ జనతా పార్టీ ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కుందూరు కోటిరెడ్డి, ఇంటి రవి, జనిగల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, మేళ్లచెరువు లక్ష్మణ్, కంటు నాగరాజు, పైడిమర్రి విజయ్, కొల్లోజు నాగేంద్ర చారి, బలవంత్ సింగ్, పులి నరసింహ, పందిళ్ళపల్లి మురళి, కొమ్మగాని రామచందర్, కల్లూరి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డ సుధీర్ రెడ్డి.

శేరిలింగంపల్లి, జనవరి 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - నగరంలోని నానక్‌రామ్గూడలో శనివారం ఈగల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని చెక్ చేశారు. ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ-అడిక్షన్ సెంటర్కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్ గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ మారింది.

# వెనుజువేలా దేశం పై అమెరికా సామ్రాజ్యవాదుల దురహంకార దాడులను ఖండించండి

**- కొత్తపల్లి శివకుమార్, సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి**



నాగారం జనవరి 04.నిజం చెపుతాం...అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురాహంకార వైఖరితో, సాటి దేశమైన వెనుజువేలా దేశంపై అర్ధరాత్రి బాంబుల వర్షం కురిపిస్తూ దురాక్రమణ కు పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం తిరుమలగిరి ఎక్స్ రోడ్ లోని జ్యోతిబాపూలే విగ్రహం దగ్గర, వెనజివాల దేశంపై అమెరికా దురాక్రమణ దాడిని ఖండిస్తూ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసినారు.వెనుజువేల దేశం తమ దేశంలోకి మత్తు పదార్థాలను రవాణా చేస్తుందని నెపం మోపి, ఆ దేశం పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా పట్టుకొని యుద్ధనౌకలో న్యూయార్క్ పట్టణానికి తరలించడాన్ని హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.వాస్తవానికి వెనిజులా దేశంలో ఉన్న సహజ ఖనిజ సంపదలైన బంగారం చమురు నిల్వలను దోచుకొనుటకు ట్రంపు పన్నిన పెద్ద కుట్ర ఇది అని ఆయన ఆరోపించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ఖనిజా సహజ సంపదలను, మానవ వనరులను దోచుకొనుడలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ది అందవేసిన చెయ్యి అని ఆయన అన్నారు. వాస్తవానికి ఆయన దేశంలో తయారవుతున్న లేదా తయారు చేస్తున్న మత్తు పదార్థాల ముఠాల గుట్టును ఆయన వెనకేసుకొస్తున్నాడని ఆరోపించారు దాడి అనంతరం ట్రంపు స్పందిస్తూ, ఇంతటితో యుద్ధం ముగియలేదు, మా చెప్పు చేతుల్లో ఉండే పాలక వర్గాన్ని అక్కడ నియమిస్తామని ప్రకటించడం ఆయన దురాక్రమణ అహంకారానికి నిదర్శనం అన్నారు. శాంతి బహుమతులు కావాలని కోరుకునే ట్రంప్ యుద్ధ చర్యలు చేపట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇలాంటి దురాక్రమణ దాడులను, యుద్ధాలను ప్రపంచ ప్రజలు ఖండించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, నాయకులు ఈదుల యాదగిరి, ఎండి జానీ బేగం, కందుకూరు రవి, పత్తేపురం వెంకన్న, ఈదుల రవి, ఈదుల ఉపేందర్ వడ్డే పున్నం తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మున్సిపాలిటీ ఎలక్షన్లో గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం -బిజెపి

**- బైంసా మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జయకేతనం ఎగరవేస్తుందని పవర్ రామారావు పాటిల్**

జనవరి 4 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెప్తాంమున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. ఈ రోజు పట్టణ బిజెపి నాయకులతో సమావేశమై దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా పలు కార్యక్రమల్లో పాల్గొని అయన నివాసం లో పలువురు నాయకులు కలిశారు. పంచాయతీ ఎలక్షన్లలో ఎలాగైతే జయకేతనం ఎగురవేషము అదేవిధంగా మున్సిపాలిటీలు వీలైనంతవరకు కౌన్సిలర్లను గెలిపించాలని అధిక సంఖ్యలో బైంసా మున్సిపాలిటీ బిజెపి కౌన్సిలర్లు అధిక సంఖ్యలో గెలవాలని



నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్ సూచించారు ఈ ఎలక్షన్లో బైంసా మున్సిపాలిటీ బిజెపి భారతీయ జనతా పార్టీ చైర్మన్ కౌన్సిలర్లు అధిక సంఖ్యలో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు

# దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ






**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ**

నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 4 ఆదివారంవేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో కొలువైన శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి వారి మాఘమాస అమావాస్య జాతర ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న సందర్భంగా జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జాతర పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బ రాజన్న జాతర భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని, గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలకు అద్దం పట్టే ఈ జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఈ నెల 21వ తేదీ వరకు గడువు**

నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 4 ఆదివారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించనున్న పరిక్ష కోసం అర్హులైన విద్యార్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్, ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్, టీజీఆర్ఈఐఎస్ గురుకులాల్లో 2026- 2027 విద్యా సంవత్సరంలో ఐదో తరగతిలో నూతన ప్రవేశానికి అలాగే ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి వచ్చే నెల (ఫిబ్రవరి) 22వ తేదీన ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రవేశ పరీక్ష కోసం ఈ నెల 21వ తేదీ వరకు



దరఖాస్తు చేసుకోవచ్చని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన సర్టిఫికెట్లుకుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు నెంబర్, పుట్టిన తేదీ సర్టిఫికేట్, ఫోటోలు కావాలి.ఈ కింది వెబ్ సైట్ లలో దరఖాస్తు చేసుకోవాలి

https://tgswreis telangana gov in
https://tgtwgurukulam telangana gov in


# నూతనంగా ఎన్నికైన పాలకర్గంని సన్మానించిన కలవర్ చర్చ్ సభ్యులు

ఇల్లంతకుంట జనవరి 4 (నిజం చెప్తాం) ఇల్లంతకుంట ఘండలం తిప్పాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ బోలవేని మంజుల రమేష్,ఉప సర్పంచ్ జేరిపోతుల పౌలు వార్డు సభ్యులు,అవారి శ్రీనివాస్,కొట్టేపెల్లి లక్ష్మ,బెజ్జంకి శ్రీనివాస్,దమ్మని లక్ష్మ,మామిండ్ల సత్తయ్య, పరకాల రజిత,సాంబ మంజులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్చ్ పాథర్ మల్లేశం గ్రామ చర్చ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయం భీమేశ్వర స్వామి ఆలయం పక్కనే అపచారం

నిజం న్యూస్ ఆర్ సి, వేములవాడ జనవరి 4 ఆదివారం దేవస్థానానికి సంబంధించిన రెండో నెంబర్ గెస్ట్ హౌస్ లో మేక బలి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి కూతవేటు దూరంలో అపచారం జరిగిన పట్టించుకోని అధికారులు శంకర మఠం పక్కన బహిరంగంగా మేక బలి చేస్తుంటే చోద్యం చూస్తున్న అధికారుల పవిత్రంగా



తయారు చేసే లడ్డు, పులిహోర తయారీ కేంద్రం పక్కనే, బహిరంగంగా మాంసం కోస్తున్నారని భక్తుల ఆగ్రహం దేవాలయ పరిసర ప్రాంతాల్లో జంతు బలి నిషేధ నియమాల్ని తుంగలో తొక్కిన ఆలయ అధికారులుసంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని భక్తుల డిమాండ్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు జనవరి 4 (నిజం చెప్తాం)25 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా సందడి చేశారు.ఆదివారం ఆలేరు మండలం శారాజుపేట లోని భువన వెంచర్స్ వద్ద శారాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.శారాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000ఉ01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.చదువుకున్న రోజుల్లోని అనుభవాలు,స్నేహబంధాలు,పాఠశాల జీవితం గురించి పరస్పరం చర్చించుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.గురువుల కృషి వల్లే తాము ఈ స్థాయికి చేరుకున్నామని విద్యార్థులు తెలిపారు.ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పురోగతిని చూసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రాములు,రాజు పాల్గొనగా,విద్యార్థుల తరపున చిలుకు స్వామి,శ్రీధర్,మహేందర్,చిలుకు నాగరాజు,నరసింహస్వామి, దూడల వెంకటేష్,కిరణ్,భువనేశ్వరి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పూర్వ విద్యార్థుల సమ్మేళనం ద్వారా స్నేహబంధాలు మరింత బలపడతాయని,ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.



# పైరవీలు జీరో పనిలో హీరో వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి

ఇల్లంతకుంట జనవరి 4(నిజం చెప్తాం)ఇల్లంతకుంట మండలంలో గత రెండున్నర సంవత్సరాలుగా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ, నిస్వార్థ సేవాభావంతో రైతులు, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన సురేష్ రెడ్డి అడిగిన ప్రతిసారి ఆలస్యం లేకుండా గెజిటెడ్ సంతకాలతో ప్రజలకు అండగా నిలిచిన మీరు, మీ సానుకూల దృక్పథం, నిజాయితీ,బాధ్యతాభావంతో మండల ప్రజల అపారమైన ఆదరాభిమానాలను సంపాదించుకున్నారు.ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల ఉమీ స్వస్థలానికి బదిలీపై వెళ్తున్న ఈ సందర్భంగా,మీరు ఇల్లంతకుంట మండలానికి అందించిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివిగా నిలిచిపోతాయి.మీ ఉద్యోగ జీవితంలో



మరింత పురోగతి సాధిస్తూ,ఉన్నత పదవులు అధిరోహించాలని, మరిన్ని విజయాలు,గౌరవాలు మీ జీవితాన్నిఅలంకరించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము. మండల ప్రజలందరూ కోరుచున్నారు

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచినా దాతలు:

తంగళ్లపల్లి, జనవరి 4,(నిజం చెప్తాం)తంగళ్లపల్లి మండలం, ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన ఎలగం ఆగవ్వ నిన్నటి రోజున అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న దాతలు స్థానిక గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రచన మధుకర్ (చోటు) 2000రూపాయలు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అల్వాల సాయిరాం 2000 రూపాయలు, బిజెవైయం జిల్లా కార్యదర్శి జిందాం నరేష్ 2000 వేల రూపాయలు, పూర్వ మాజీ ఉపసర్పంచ్ వేముల శ్రీనివాస్ 1100 వందల రూపాయలు, మానవతా దృక్పథంతో మృతురాలు ఎలగం ఆగవ్వ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎవరికీ ఏ కష్టం వచ్చిన తారతమ్య భేదాలు లేకుండా సహాయం చేయుటలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు: భాస్కర్, తిరుపతి, కిషన్, రవి, శ్రీనివాస్,శేఖర్, వెంకటేశం, వెంకటేశం, వేముల రవి, వెంకటేష్, గజ్జెల రవి, చిట్యాలా నర్సయ్య, తదితరులు, బిజెపి నాయకులు మంచి కట్ల ప్రసాద్, చీదురాల శ్రీధర్, కొండి సంపత్, పెంట హర్ష, యేనగందుల గోపి, మ్యాన భాను, పులి శంకర్, నల్ల వేణు, గజ్జల్లి రవి, బాసభత్తిని వెంకటేశం, వేముల రవి, వెంకటేష్ తదితరులు, కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ కొండా శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, కొండా రాజు, పులి శంకర్, నల్ల వేణు, గజ్జెల్లి రవి, బాసభత్తిని వెంకటేశం, వేముల రవి, వెంకటేష్, అరుణ్, నరేందర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.









# చింతకుంట మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేసిన జినుకల ఎల్లేష్.

తుర్కపల్లి, జనవరి 04(నిజం చెప్తాం) :గంధమల్ల గ్రామంలోని చింతకుంట మల్లన్న స్వామికి ఆదివారం గంధమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జినుకల ఏల్లేష్ కుటుంబ సభ్యులతో కలిసి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి... అనంతరం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామి వారి ఆశీస్సులు గంధమల్ల గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, పాడి పంటలు బాగుండాలని కోరుకున్నట్టు తెలిపారు.



# మునుగోడు నియోజకవర్గం లో ఏ ఇంట్లో కూడా కంటి సమస్యతో బాధపడే వాళ్ళు ఉండొద్దు





**- ఎవరు అధైర్య పడొద్దు కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా**

**- కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా**

**- మునుగోడు లో 11 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు జనవరి 04 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది...ఈరోజు 11 విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ప్రారంభించారు...ఐదు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు... అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు..కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది... ఈ 11 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు...

# వెనిజులాపై అమెరికా సైనిక చర్య... ఢిల్లీలో వామపక్షల నిరసనలు

వెనిజులాపై అమెరికా సైనిక చర్యకు దిగడం, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను బంధించడాన్ని నిరసిస్తూ పలు వామపక్ష పార్టీలు ఆదివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టాయి. వెనిజులాపై అమెరికా చర్యను ఃసామ్రాజ్యవాద సైనిక దురాక్రమణఃగా అభివర్ణించిన సీపీఎం, దీన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని పిలుపునిచ్చింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన, దృఢమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఈ దాడిని సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్), ఆర్ఎస్పీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు తీవ్రంగా ఖండించాయి. అమెరికా చర్య ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించడమేనని ఆ పార్టీల ప్రధాన కార్యదర్శులు ఎం.ఎ. బేబీ, డి. రాజా, దీపాంకర్ భట్టాచార్య, జి. దేవరాజన్, మనోజ్ భట్టాచార్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. c

# బీజేపీ ఆలేరు పట్టణంలో ఎన్నికల సన్నాహక సమావేశ

**- 12 వార్డుల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కలిసికట్టుగా పనిచేయాలి**

**- జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్**




ఆలేరు జనవరి 4 (నిజం చెపుతాం)ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బి.జే.పీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షులు నందగంగేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఆలేరు పట్టణంలోని 12 వార్డుల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలనిపిలుపునిచ్చారు.గతంలో ఆలేరులో పార్టీ సాధించిన మెరుగైన ఫలితాలను మరోసారి పునరావృతం చేయాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు.బూత్ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు సమన్వయంతో ముందుకు సాగితే పార్టీ విజయం ఖాయమని పేర్కొన్నారు.అలాగే సన్సద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమం ద్వారా ఆలేరు ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.క్రీడల ద్వారా యువత శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవుతారని,ఆరోగ్యవంతమైన యువతతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కాదూరి అచ్చయ్య,జిల్లా సెక్రెటరీ కామిటికారి కృష్ణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాన్ నరేందర్,పట్టణ జనరల్ సెక్రటరీలు సుంకరి సృజన్ కుమార్ గౌడ్,ఎలగల వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షుడు సుక్కరాజు పాల్గొన్నారు.అలాగే సీనియర్ నాయకులు చిరిగే శ్రీనివాస్,తునికి దశరథ,ఎలగందుల సురేష్, జంపాల శ్రీనివాస్,బడుగు జాంగిర్,సముద్రాల (ఐడియా) శ్రీనివాస్,మల్లారెడ్డి నరసింహారెడ్డి,చిలువేరు నరసింహారెడ్డి,పులిపలుపుల మహేష్,సముద్రాల కల్పన,బందెల సుభాష్,కళ్లెం రాజు గౌడ్,పత్తి రాములు,పస్తం ఆంజనేయులు,కుడికాల మురళి,ఎలగందుల రమేష్,అయిలి సందీప్,మైదం భాస్కర్,కంతుల శంకర్,అమృతం నరసింహులు,కనికరం వాసు,పాశికంటి సంపత్,కటకం వెంకటేష్,బీదని కొమరయ్య, గుర్రం నరసింహులు,పాశికంటి శ్రీను,తోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.ఇక యువ నాయకులు సామల వినీత్,గోపగాని అనిల్,కొమ్ము శ్రవణ్,మండల సెక్రెటరీలు బైరి మహేందర్,పేరపు శివ,కుండె గణేష్ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ నల్ల సుమిత రఘుమరెడ్డి కి ఘనంగా సన్మానం.

**- నల్ల రఘుమరెడ్డి యువసేన నాయకులు తెరటిపల్లి శేఖర్.**



చింతపల్లి జనవరి 04 నిజం చెపుతాం.చింతపల్లి మండల పరిధిలో మల్లారెడ్డిపెల్లి గ్రామలో ఏకిగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ నల్ల సుమిత రఘుమరెడ్డిని ఆదివారం వారి నివాసంలో నల్ల రఘుమారెడ్డి యువసేన నాయకులు కుర్మేడు ఆదివారంగ్రామానికి చెందిన తేరటిపల్లి శేఖర్ వారికి ఘనంగా సన్మానించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు మీ వంతుగా కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మరి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని కోరడం జరిగింది.

# ప్రజాస్వామ్యంలో పత్రికలదే కీలకపాత్ర.. నల్ల సుమిత రఘుమారెడ్డి..!



చింతపల్లి జనవరి 04 నిజం చెపుతాం.నేటి సమాజంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘురామారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లో వారి నివాసంలో 2026 మన సాక్ష నూతన క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికి తీసేటివి పత్రిక లేనని వారు పేర్కొన్నారు.అనతి కాలంలోనే మన సాక్ష దినపత్రిక రెండు తెలుగు రాష్ట్రాలలో, యూట్యూబ్ వెబ్సైట్ తో పాటు, స్పాట్ న్యూస్ ఐటమ్ లు అందించడంతో అన్ని పత్రికల కంటే మన సాక్ష దినపత్రిక ముందుంటుందనివారు పేర్కొన్నారు. వార్తల సేకరణతో పాటు, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండల స్థాయి వార్తలను విలేకరులు ఎప్పటికప్పుడు సేకరిస్తూ మన సాక్ష దినపత్రికను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు.మరింత చురుకు అయిన పదునుతో వార్తలు సేకరించి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేందుకు తోడ్పాటు అందించాలనిపేర్కొన్నారు. పత్రికలు చురుకుగా పని చేస్తేనే అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తారన్నారు. అప్పుడే ప్రజా సమస్యలనేటివి ఉండమన్నారు. మన సాక్ష పత్రిక అందరి మన్నలను పొందుతూ ముందుకు వెళ్లడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘు మా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, చింతపల్లి మాజీ పీఏసీఎస్ నల్ల సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్కాటేపాక చంద్రయ్య,కురుమేటి రాములు,యాదయ్య,యాదవ్, గుణమని కొండల్ యాదవ్, వేణు, సమ్మిడి రవిశంకర్ రెడ్డి, చింతపల్లి మన సాక్ష రిపోర్టర్ పుప్పాల వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చలమల్లకు కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేదు.

**- కాంగ్రెస్ పార్టీని డిస్టబ్ చేస్తే ఊరుకునేది లేదు:**



మునుగోడు జనవరి 04 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని చలముల కృష్ణారెడ్డి పార్టీ చేరికలంటూ కాంగ్రెస్ పార్టీని డిస్టర్బ్ చేస్తే ఊరుకునేది లేదని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ పార్టీకి చలమల కృష్ణారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని గతంలో యాదాద్రి, నల్గొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తేల్చి చెప్పారని గుర్తు చేశారు. మునుగోడు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీలో చేరికలు అంటూ చెలమల కృష్ణారెడ్డి హుషారు చేస్తే భవిష్యత్తులో మునుగోడులో తిరుగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల వెంకన్న యాదవ్, పాల్వాయి చెన్నారెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డిని సన్మానించిన మాజీ మంత్రి

ఆత్మకూర్(ఎం) జనవరి 4(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డిని మాజీ మంత్రివర్యులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు సర్పంచ్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి బోడుప్పల్ మాజీ మేయర్ కొత్త లక్ష్మ రవి గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# నోముల నర్సిరెడ్డికి నివాళులర్పించిన ఉద్యమకారుల ఫోరం

**-మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు నోముల నర్సిరెడ్డి మృతి బాధాకరం**

**-ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి**



వలిగొండ జనవరి 4 (నిజం చెపుతాం)తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మండలంలోని ఏదుల్లగూడెం గ్రామానికి చెందిన నోముల నర్సిరెడ్డి ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించగా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నర్సిరెడ్డి పార్తివదేహానికి ఉద్యమకారుల ఫోరం నాయకులు పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ప్రతి కార్యక్రమంలో నర్సిరెడ్డి ముందుండి పాల్గొనేవాడని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, దండ మల్లికార్జున్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల కు అతీతంగా గ్రామ అభివృద్ధి కి తోడ్పడతాము

**- మాజీ సర్పంచ్ సామ తీరుమర్ రెడ్డి**





ఆత్మకూర్(ఎం) జనవరి 4(నిజం చెపుతాం) మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబోజు ధనమ్మ శంకరయ్య ను బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి నూతన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు ను సన్మానించారు.అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కి తోడ్పడుతానని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మ నారాయణ గ్రామ నాయకులు నిమ్మల దశరథ పంజాల స్వామి వెంకట్ రెడ్డి సామ పద్మ రెడ్డి శంకరయ్య ఇంద్రారెడ్డి బండ రాములు శ్రీధర్ మహేష్ సాయి రెడ్డి గంగారం సాయి కుమార్ ముప్పిడి ప్రశాంత్ స్వామి మహేష్ వెంకటాచారి ఉదయ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతా

**- మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





సంస్థాన్ నారాయణపురం,జనవరి04,(నిజం చెపుతాం):మునుగోడు పర్యటనలో భాగంగా సంస్థాన్ నారాయణపురం గ్రామసభ నిర్వహిస్తున్నటువంటి సందర్భములో నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి,గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి పాలకవర్గం అధికారులతో మాట్లాడి గ్రామానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

# విటూహెల్ప్యూ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వెటర్లు పంపిణీ



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జనవరి 04(నిజం చెపుతాం)సమాజ హితాన్ని కాంక్షంచే ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఇతరులకు సాహయ సహకారాలు అందిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని వి టూ హెల్ప్ యూ సేవా సంస్థ ప్రతినిధులు బాలప్రసాద్, కృష్ణ ప్రసాద్, సావిత్రి రెడ్డి, అన్నారు.. ఆదివారం నాడు వి టూ హెల్ప్ యూ సేవా సంస్థ ఆధ్వర్యంలో కామ్జీపూర్ తాండా, కేజీబీవీపీ, బాల సదనంలోని ఆర్థిక అవసరాలున్న విద్యార్థులకు స్వెటర్లు పంపించేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాలుగా తమ సంస్థ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు చంద్రశేఖర్ ఆచార్య, అమర్, రవీందర్, అభిషేక్ మరియు కాంజిపూర్, కేజీబీవీపీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం




**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

**- 97 ప్రభుత్వ పాఠశాలలకు కిచెన్ షేడ్స్ నిర్మాణం కోసం ఒక్కోటి రూ.4 లక్షల చొప్పున మొత్తం రూ.388 లక్షలు**

**- 21 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి రూ.252 లక్షలు**

**- 43 ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీగోడల నిర్మాణానికి రూ.423.15 లక్షల నిధులు మంజూరు**

ఇచ్చోడ జనవరి 04(నిజం చెపుతాం) మండల కేంద్రం లోని మాదాపూర్ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పాఠశాలలకు 10 లక్షలతో ప్రహరీగోడ మరియు 4 లక్షలతో కిచెన్ షేడ్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ షేక్ ఇమ్రాన్ గారితో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ఏ ప్రభుత్వ పాఠశాలలో అయినా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ సర్పంచ్ షేక్ ఇమ్రాన్, ఉప సర్పంచ్ గంగారాం పటేల్, బొరిగాం సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,షేక్ మహేబూబ్,యండి సద్దాం,షేక్ షాదుల్లా, మాజీ సర్పంచ్ షబ్బీర్, ఫరూక్, ఇచ్చోడ మండల మైనారిటీ చైర్మన్ అబ్దుల్ రషీద్,నాగరాజు, వార్డు సభ్యులు సలీం, ఆనంద్ రావు పాటిల్ తదితరులు ఉన్నారు.



# గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కి సన్మానం





**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

ఇచ్చోడ జనవరి 04,(నిజం చెపుతాం): హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ను ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా బోథ్ నియోజవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్లు గెలుచుకున్నందుకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని మరియు ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ ని సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, బొజ్జ సాయన్న, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ - ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

**- మహిళలు సంఘం**
**- వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులు**



నేరడిగొండ జనవరి 04 ( నిజం న్యూస్, ప్రతినిధి ) అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామం లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవిని ఈరోజు గ్రామంలో గల బాలవికాస వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులు చైర్మన్ అలకంటి శ్రీనివాస్, క్యాషియర్ బిక్క రాకేష్, కమిటీ సభ్యులు పుష్ప గుచ్చలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో గల పొదుపు సంఘం సరస్వతి గ్రామ సంఘం అధ్యక్షరాలు చిన్న సంఘాల అధ్యక్షరాలు క్లస్టర్ కోఆర్డినేటర్ కవిత, వి ఓ ఏ,అగ్గిమల్ల లక్ష్మణ్ పొదుపు సంఘాల మహిళలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పరిపాలన సౌలభ్యం కోసం కల్వకుర్తిని జిల్లాగా ప్రకటించాలి

**- ఆ జిల్లాకు జైపాల్ రెడ్డి పేరు నామకరణ చేయాలి...**
**- రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్..**



మాడ్గుల జనవరి 04 (నిజం చెపుతాం): కేంద్ర మాజీ మంత్రి దివంగత సూదిని జైపాల్ రెడ్డి పేరుతో కల్వకుర్తిని నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతానికి సమీపంలోని వంగూర్,ఊరుకొండ పేట, మిడ్జిల్,ఆమనగల్,కడ్తాల్, కందుకూరు, తలకొండపల్లి,కేశంపేట్,చారకొండ, డిండి,వీటితో పాటు సమీపంలోని ఇంకొన్ని మండలాలను కలిపి కల్వకుర్తిని నూతన జిల్లాగా ప్రకటించాలని ఆయన కోరారు.మన ప్రాంతవాసి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు.

# నాటుసారాపై మణుగూరు ఎక్సైజ్ మెరుపు దాడుల

**- 1000కిలోల బెల్లం స్వాధీనం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, జనవరి 4 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంనాటుసారా నియంత్రణలో భాగంగా మణుగూరు ఎక్సైజ్ పోలీసులు ఆదివారం తెల్లవారుజామున ఆకస్మిక దాడులు నిర్వహించి, భారీ మొత్తంలో నాటుసారా తయారీకి ఉపయోగించే ముడిసరుకును స్వాధీనం చేసుకున్నారు. ఉదయం సుమారు 5:00 గంటలకు కరకగూడెం మండలం కలవల నాగారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఎక్సైజ్ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లం నిల్వలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో మొత్తం 1000 కిలోల బెల్లం, 15 కిలోల పటిక, 6 లీటర్ల నాటుసారా తో పాటు అక్రమ రవాణాకు వినియోగిస్తున్న మూడు ద్విచక్ర వాహనాలను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ నాటుసారా తయారీ మరియు రవాణాకు పాల్పడినట్లు గుర్తించిన భూక్యా రామదాసు, ఇస్లావత్ భస్సీలాల్, వాంకుడోత్ బాబు రావు, కుంసోత్ సాగర్ అనే నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.చట్టవిరుద్ధంగా నాటుసారా తయారీ, విక్రయం లేదా రవాణాకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నాటుసారాతో ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డితో పాటు సిబ్బంది వెంకట అప్పారావు, ప్రసన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేస్తే జిల్లాలో అద్భుత ప్రగతి సాధ్యం




**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ పాల్వంచ, జనవరి 4 (నిజం చెపుతాం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలోని ఓ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన 'ప్రగతి టుగెదర్ణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లాలో ఇప్పటివరకు సాధించిన అభివృద్ధి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు.మునగ, అజోల్లా సాగు, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్ తయారీ, ఇటుకల తయారీ వంటి రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమాలపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను అందరికీ తెలిసేలా వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కెరియర్ గైడెన్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికీకరించడం ద్వారా సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మళ్లీ బాచ్పన్...



**ఓ బడి నీ రుణం తీర్చుకోలేం,**
**లక్ష రూపాయల విరాళం, విద్య విలువను చాటింది.**
**30 సంవత్సరాల తర్వాత ఒక్కటైన విద్యార్థులు.**

మహాదేవపూర్ జనవరి 4 (నిజం న్యూస్) విద్యార్థి దశ ఆనందాన్ని విద్యను అందించిన గురువుల ప్రేమను, వారు ఇచ్చిన విద్యతో ఉన్నత స్థానాలకు ఎదిగిన మేము, ఉపాధ్యాయులు మా బడి రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేమని అన్నారు పూర్వ విద్యార్థులు. మహాదేవపూర్ మండల కేంద్రంలో94,95 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం విద్యార్థి దశ విద్య పై మరింత నమ్మకాన్ని పెంచింది, నేటి తరం విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఆదివారం రోజు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం, వెంకటయ్య మరియు అనిల్, తోపాటు 80 మంది పూర్వ విద్యార్థులతో కలిసి సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులైన, సత్యనారాయణ, లక్ష్మణ్ నాయక్, తన్నీరు అంకమ్మ, రిటైర్డ్ ఉపాధ్యాయులకు సన్మానించి వారి ఆశీర్వాదాలు అందుకోవడం జరిగింది.

**ఓ బడి నీ రుణం తీర్చుకోలేం...**

పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో విద్యార్థులు, తీపి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, ఉపాధ్యాయులు అందించిన విద్య, వారు చూపిన మార్గాలు ఈరోజు ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలికి, ప్రభుత్వ ప్రైవేటు వ్యాపార రంగాల్లో ఉన్నత శిఖరాలు సాధించామని, గురువుల సమక్షంలో విద్యార్థులు, వివరించడం జరిగింది. తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి సమాజంలో మంచి పేరు స్థానం సంపాదించిన విద్యార్థులకు చూసి ఉపాధ్యాయులు గర్వించారు, రాజకీయరంగంలోనూ కూడా, గ్రామ సర్పంచ్ గా గురుసింగ బాపు, పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఒకరు కావడం తో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు, ఇలా అనేకమంది విద్యార్థులు, ఉన్నత స్థానాల్లో ఉండడం పదవ తరగతి అనంతరం విద్యార్థులంతా, విడిపోయి తిరిగి ఒక్క చోటుకు కలవడం, 30 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట కలవడంతో ‹మళ్లీ బచ్పన్› ఆ తీపి జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయని అన్నారు పూర్వ విద్యార్థులు.

**లక్ష రూపాయల విరాళం, విద్య విలువను చాటింది...**

30 సంవత్సరాల తర్వాత ఏకమైన విద్యార్థులు బడి లో విద్యాభ్యాసం పొంది, తమ జీవితాల్లో ఆనందాన్ని అందించిన, విద్యావేదికకు ఇంత చేసిన రుణం తీర్చుకోలేమని, అన్నారు పూర్వ విద్యార్థులు, సమ్మేళం నిర్వహణ లో చిన్ననాటి పాఠశాల, అభివృద్ధి కొరకు మంచినీరు వసతి కల్పన కొరకు లక్షలు విరాళాన్ని అందించారు పూర్వ విద్యార్థులు, పాఠశాలకు విరాళం అందించడం, తమ బాధ్యత అని, సరస్వతి పుత్రుడుగా మాకు జీవితంలో మార్గదర్శకులుగా తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, అంటారు 94 95 బ్యాచ్ విద్యార్థులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు. పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అలాగే గ్రంథాలయానికి కూడా పుస్తకాల, వితరణ చేయడం జరుగుతుందని పూర్వ విద్యార్థులు హామీ ఇవ్వడం జరిగింది.

# మండల శివదీక్ష మాలాధారణ చివరి తేదీ 5 శివ దీక్ష తీసుకునే శివ స్వాములు

జడ్చర్ల జనవరి 4 (నిజం చెపుతాం) కుల,మతము భేదము లేకుండా స్వామివారి మాలాధారణ ధరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు మాలాధారణ వలన మంచిని నేర్చుకుని చెడును వదిలివేయడం స్వామి వారి పైన నమ్మకం ఉంచి దీక్షలు చేసినట్లయితే పాడి,పంటలు మరియు అందరము ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతోలిలి సర్వేజనో సుఖినోభవంతు అందరం బాగుండాలి అందరికీ మంచి జరగాలని ఉద్దేశంతో స్వామివారిని వేడుకుందాం



# విద్య ద్వారానే మహిళా విముకి

గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ పిలుపు

మహబూబాబాద్,04,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)



మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షమ శాఖ బాలికల వసతి గృహంలో హెచ్‌డబ్ల్యుఓ సుజాత అధ్యక్షతన మహిళ చైతన్య మూర్తి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, శ్రీవిద్య మహిళల హక్కులపై సెమినార్ ను గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గూగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ం భారతదేశంలో అనేక సంవత్సరాలుగా విద్యకు, అభివృద్ధికి, సమానత్వానికి దూరంగా ఉన్న మహిళల కోసం జీవితాన్ని అంకితం చేసిన ధీరవనిత, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు రాజ్యాంగం మహిళలకు, అట్టడుగు వర్గాలకు, పీడిత శ్రామిక వర్గాలకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలంటే విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని, సమాజంలో మహిళా విలువల కోసం ప్రతి ఒక్కరు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం

జడ్చర్ల జనవరి 4 (నిజం చెపుతాం) కెసిఆర్,123 జీవో తో 8 గ్రామా లు, 3 తాండాల రైతుల ను నిండాముంచినవ్, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం 123 జీఓను కొట్టివేసి 2013 చట్టా న్ని కాని 2016బీ2017కాని అం త కన్న రైతులకు మేలు, లాబదాయకమైన చట్టం పునరా వాసం, పునర్ నిర్మాణం అమ లు పర్చి రైతులు నష్టపోకుండా అమలు చేయాలని రాష్ట్ర హైకోర్టు సూ చించింది, అది అమలు పర్చ కుండా123, జీవోతో రైతు లకు పూర్తిగా అన్యాయం చేసిమళ్ళీ ఏం మొఖం పెట్టుకొని పాల మూరు కరివెన ప్రాజెక్టు దగ్గ రకు రావాలని ప్రయత్ని స్తున్నా వు,రావద్దని అందుకు నిరసన గా ఆదివారం ఉదయం 11గం,, కు బూత్పూర్ చౌరస్తా బ్రిడ్జి కింద కెసిఆర్ దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగింది ఒకవేళ ప్రాజెక్టుల వద్దకు కెసిఆర్ కావాలనుకుంటే, అన్నివిధాలా నష్టపోయిన రైతులు మాత్రం ఊరుకుండే పరిస్థితి లేదని దిష్టిబొమ్మ దహనం నిరసన ద్వారా బాధిత రైతులు యంబి బాలకృష్ణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరు జయ పాల్ రెడ్డి, ఆలూరు ఎడ్ల శేకర్ రెడ్డి కరివెన ఫక్రుద్దీన్ అహ్మద్ ,ఆలూరు తాండ శంకర్ నాయక్, కరీవెన బినాగరాజు పాల్గొన్నారు




# కోమా నుంచి బయటకొచ్చిన ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం

ఆస్ట్రేలియా మాజీ క్రికెట్ దిగ్గజం డామియన్ మార్టిన్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. మెనింజైటిస్ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురై, వారం రోజులుగా కోమాలో ఉన్న ఆయన ప్రస్తుతం కోలుకున్నాడు. ప్రస్తుతం మార్టిన్ స్పృహలోకి వచ్చి మాట్లాడగలుగుతున్నారని, చికిత్సకు స్పందిస్తున్నారని ఆయన సహచర ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ వెల్లడించాడు.డిసెంబర్ 27న తీవ్ర అస్వస్థతకు గురైన డామియన్ మార్టిన్‌ను గోల్డ్ కోస్ట్ యూనివర్సిటీ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఆయనకు ఇండ్యూస్డ్ కోమాలో ఉంచి చికిత్స అందించారు. తాజాగా ఆయన కోమా నుంచి బయటపడటంతో అభిమానులు, క్రీడాలోకం ఊపిరి పీల్చుకుంది.

# పాలమూరు సామాజిక న్యాయ సభను విజయవంతం చేయండి.




జడ్చర్ల జనవరి 4, (నిజం చెపుతాం) 11 జనవరి 2026 ఆదివారం రోజు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో క్రౌన్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి మహబూబ్నగర్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో పాలమూరు సామాజిక న్యాయ సభ జరగనుందని రాష్ట్ర బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు ఎస్ రమేష్ గౌడ్ పేర్కొన్నారు .కాంగ్రెస్ పార్టీ రాబోయే మున్సిపాలిటీ, జడ్పిటిసి, ఎంపీటీసీ,ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను చట్టం ప్రకారం తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి ఇచ్చిన తర్వాతనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో 10 శాతం కూడా లేని ఓసీలకు బిజెపి ప్రభుత్వం 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆ పార్టీ బీసీల పట్ల చారిత్రక శత్రువుగా మిగిలిపోయిందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉండి కాంగ్రెస్ ను బీసీల తరపున నిలదీయకుండా అగ్రవర్ణాల పార్టీగానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి అఖిలపక్షన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి పార్లమెంట్లో చట్ట సవరణ చేస్తూ తొమ్మిదో షెడ్యూల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు పెట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమానికి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ టి చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్ గారు, జస్టిస్ ఈశ్వరయ్, బీసీ ఎస్సీ ఎస్టీ జాకు చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్, బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యారావు గారు ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా రానున్నట్లు పేర్కొన్నారు

ఈ ప్రెస్ మీట్ కు రాష్ట్రం నుంచి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అవ్వారు వేణు కుమార్ బీసీ ఇంటలెక్చువల్ స్టేట్ కోఆర్డినేటర్ గారు మాట్లాడుతూ బీసీ బహుజన ఉద్యమ చరిత్రలో మొదటిసారిగా బీసీలు 5,123 సర్పంచులు మరియు మొత్తం బహుజన జనాలు 84% స్థానాలను కైవసం చేసుకోవడం బిసి బహుజన్ల చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. పాలమూరు సామాజిక న్యాయ సభ ను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజనులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ బెక్కరి జనార్ధన్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో ఇస్తామని హామీ ఇచ్చి బీసీల ఓట్లను వేసుకొని అధికారంలోకి వచ్చిందని, గత రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చక పోగా ఉత్తుత్తి జీవోలు ఇచ్చి బీసీలను దారుణంగా మోసం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం తరపున లక్ష్మణ్ గౌడ్,జుర్రు నారాయణ యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర జాక్ కన్వీనర్ లక్ష్మ కాంత్ సారంగి, నాయకులు గోపాల్, వెంకటేష్, రంగయ్య, కరుణాకరన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్- పి.సి, ఇతరుల పై దాడి...ఐదుగురిపై కేసు నమోదు

రామగుండం జనవరి 4, ( నిజం న్యూస్)గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన సింగరేణి సంస్థలో ఎస్ ఆ పి.సి జందార్గా విధులు నిర్వహిస్తున్న బోయిన ఓదెలు,ఇతర ఉద్యోగులపై పై దాడికి పాల్పడిన ఘటనలో ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఇంద్రసేన రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈరోజు సెకండ్ షిఫ్ట్ విధుల్లో భాగంగా, మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి సూచనల మేరకు లోడింగ్ పాయింట్ వద్ద ప్యాక్ చేసిన వ్యాగన్ డోర్ ఓపెన్ చేశారు అనే,సమాచారం మేరకు పరిశీలించేందుకు సంస్థ అధికారిక వాహనంలో బోయిన ఓదెలు, కే.రాజమౌళి, బి.రమణారెడ్డి (సెక్యూరిటీ గార్డ్),ఎం.శివ (ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్),కే.ఓదెలు (సెంట్రింగ్ మజ్దూర్) కలిసి, వెళ్లారు.ఈ క్రమంలో.. సీఎస్పీ ఆవరణలో మద్యం సేవిస్తున్న ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులను ఇది నిషిద్ధ ప్రాంతమని హెచ్చరించగా,వారు గొడవకు దిగుతూ తిరిగి వస్తే చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం అదే వ్యక్తులుసిబ్బంది ని కొట్టాలనే ఉద్దేశ్యం తో కర్రలు,బండరాళ్లతో దాడికి పాల్పడగా కనపర్తి ఓదెలుకు చేయి విరగగా,ఎం.శివకు ఎడమ చెంపపై గాయం,మిగతా వారికి రక్త గాయాలయ్యాయి. సిబ్బంది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అబ్బు,రోషన్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకోగా,మిగతా ముగ్గురు పరారైనట్లు తెలిపారు.వీరు తరచూ మద్యం సేవిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా దాడి చేసి చంపుతామని బెదిరించారని ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు.పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

# గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష- 2026 కు దరఖాస్తులు ఆహ్వానం

**- పి అపర్ణడి సి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్. వరంగల్**



వరంగల్ జనవరి 4 ( నిజం న్యూస్ ) వరంగల్ పి.అపర్ణ . డిపిఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మరియు జనరల్ గురుకుల పాఠశాలల్లో 2026 . 2027 విద్య సంవత్సరానికి క్లాస్ 5 నుండి క్లాస్ 9 వరకు ప్రవేశాల కోసం తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టి జి సి ఈ టి) 2026 నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా. డి సి ఓ. పి. అపర్ణ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష తేదీ.. 22-02-2026 ఆదివారం ఉదయం 11 :00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్వహించబడుతుందని అర్హులైన విద్యార్థులు తేదీ:21-01-2026 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ బాలురు అండ్ బాలికలు జగదిరిగుట్ట సైనిక స్కూల్ బాలికలు మరియు రుక్మాపూర్ సైనిక స్కూల్ బాలురు లో ప్రవేశాల్లో రాష్ట్రస్థాయి మెరిట్ ఆధారంగా పరిగణంలోకి తీసుకోబడతామని తెలిపారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్య వసతి భోజనం పుస్తకాలు అందించబడతాయని ప్రవేశాలు మెరిట్ మరియు రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఉంటాయని వరంగల్ జిల్లా డి సి ఓ పి.అపర్ణ తెలియజేయడం

# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో..శానిటేషన్ స్పెషల్ డ్రైవ్






రామగుండం జనవరి 4, (నిజం న్యూస్)రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో.. ఆదివారం 6,7,8,1,24,31 డివిజన్ లలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ ఆదేశాల మేరకు,నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి క్షత్ర స్థాయిలో పర్యటిస్తూ..సిబ్బందికి సూచనలు చేశారు.నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,సంపత్ పర్యవేక్షంచారు. జవాన్లు,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఓసిపి 5 ప్రాజెక్టును సందర్శించిన, టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర నేతలు





రామగుండం జనవరి 4,( నిజం న్యూస్)సింగరేణి ఆర్జీ వన్ ఏరియా ఓసిపి 5 ప్రాజెక్టులో బాంబు పేలుళ్లతో ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల ప్రజలు అనేక భయభ్రాంతులకు గురవుతున్నారని,ఈ పేలుళ్ల దాటికి చుట్టూ ప్రక్కన ఉన్న గృహ నివాసాల ఇండ్లు,పగుళ్లు ఏర్పడి పడి పోతాయనే.. ఆందోళనలో ప్రజలు భయాందోళనకు గుర వుతూన్నారని,ఈ పేలుళ్ళ ద్వారా..వచ్చే దుమ్ము ధూళితో..చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని,రెండు రోజుల క్రితం స్థానిక అర్జీ వన్ ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ని కలిసి,బాంబు పేలుళ్లను నివారించాలని వినతి పత్రం అందించి వివరించిన నేపథ్యంలో...ఆదివారం రోజున, తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో..పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, తదితర నాయకులు, సింగరేణి సంస్థ అధికారుల అనుమతితో ఓసిపి ఫైవ్ ప్రాజెక్టును సందర్శించి,బాంబు బ్లాస్టింగ్ జరిగే తీరు తెన్నులను స్వయంగా దగ్గరుండి ప్రాజెక్టు అడిషనల్ మేనేజర్ ద్వారా..తెలుసుకోవడం జరిగింది.ఈ బాంబు పేలుళ్ల ద్వారా,ప్రభావిత ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా పేలుళ్లను జరపాలని, అధికారులను కోరడం జరిగింది.

# మున్సిపాలిటీ పరిదిలోని ఓటర్ల జాబితా తప్పుల తడకగా మారింది -జిల్లా టీ ఆర్ పి అధ్యక్షుడు రవి పటేల్



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 04: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ జాబితా పూర్తిగా తప్పులతడకగా మారిందని, వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. ఆదివారం భూపాలపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో ఓటర్ జాబితాలో తీవ్రమైన అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కొన్ని వార్డులలో ఒకే ఇంటి నెంబర్పై 70 నుండి 80 వరకు ఓట్లు నమోదు చేయడం, బై నంబర్లతో నకిలీ ఓట్లను చేర్చడం ద్వారా ప్రజలను, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు అనే ఆయుధాన్ని ప్రజల నుండి దూరం చేయడానికి కొందరు రాజకీయ స్వార్థంతో తప్పుడు ఓటర్ జాబితాలను రూపొందిస్తున్నారని విమర్శించారు. ఈ చర్యలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ జాబితాను పూర్తిగా పరిశీలించి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ లు ప్రత్యేక చొరవ తీసుకొని తప్పులున్న ఓట్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రతి వార్డులో ఆ ఇంటి నెంబర్లో వాస్తవంగా నివసిస్తున్న వ్యక్తులకు మాత్రమే ఆయా వార్డులలో ఓటు ఉండే విధంగా కొత్తగా సవరించిన ఓటర్ జాబితా రూపొందించాలి అని కోరారు. అలాగే, వేరే గ్రామాల నుండి వచ్చి భూపాలపల్లిలో నివసించని కొందరికి అక్రమంగా ఓట్లు నమోదు కావడం, అలాగే రామప్ప కోటర్స్, ఇతర ప్రాంతాలకు వెళ్లిన సుమారు 1000 మంది ఓటర్ల పేర్లు ఇంకా జాబితాలో కొనసాగడం తీవ్ర అన్యాయమని అన్నారు. ప్రస్తుతం వారు నివసిస్తున్న వార్డులలో మాత్రమే ఓటు హక్కు కల్పించి, ఇతర వార్డులలో ఉన్న అక్రమ ఓట్లను తప్పనిసరిగా తొలగించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఓటర్ జాబితా సవరణ పూర్తయ్యే వరకు భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలను వాయిదా వేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్షన రవి పటేల్ డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలోతెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, అనంతుల సంపత్ (బొట్టు), కౌటం సురేందర్, రొడ్డ శ్రీనివాస్, తరంగుల నికీష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ డివిజన్ ను టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కలపండి







రామగుండం జనవరి 4, (నిజం న్యూస్)రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ ను యైటింక్లయిన్ కాలనీ లోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి,గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో.. కలపాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.జనగామ డివిజన్ గతంలో గ్రామ పంచాయతీ గా ఉందని అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉందని,దీని వల్ల డివిజన్ ప్రజలకు ఎమైనా అవసరం గానీ, శాంతి భద్రతల సమస్య ఉంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న,టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని,అదేవిధంగా గ్రామ పంచాయతీ గా ఉన్న జనగామ గ్రామం నోటిఫైడ్ ఏరియా,మున్సిపల్ నుంచి కార్పొరేషన్ లో విలీనం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కనుక గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ జనగామ డివిజన్ కు ఐదు కిలోమీటర్ల దూరంలో.. ఉన్నందున ఇందులో విలీనం చేసి డివిజన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఉప్పలపాడు సోసైటీ కేంద్రంలో రైతుల నమోదుపై అవగాహన.




బయ్యారం:జనవరి.04.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ రైతులకు తెలంగాణ రాష్ట్ర రైతుల నమోదు యూరియా పంపిణీ విధానం,ప్రస్తుతం ఉన్న యూరియా అందుబాటు స్థితిపై అవగాహన కల్పించే కార్యక్రమం పీఏసీఎస్, ఉప్పలపాడు కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ప్రత్యేక అధికారి ఏ. శ్రీనివాస రావు రైతుల నమోదు ప్రాముఖ్యత, దాని ద్వారా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలవడం, వ్యవసాయ సేవలు సమర్థవంతంగా అందడం వంటి అంశాలను రైతులకు వివరించారు. అలాగే యూరియా పంపిణీ విధానం, సిఫారసు చేసిన మోతాదుల ప్రకారం యూరియా వినియోగంపై మండల వ్యవసాయ అధికారి కే.రాజు రైతులకు అవగాహన కల్పించారు.జిల్లాలో యూరియా సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అవసరానికి అనుగుణంగా సకాలంలో సరఫరా చేయబడుతుందని రైతులకు భరోసా ఇచ్చారు.అనవసర నిల్వలు చేసుకోకుండా,సముచితంగా ఎరువులు వినియోగించాలని సూచించారు.రైతుల సంక్షమానికి రైతుల నమోదు ఎంత ముఖ్యమో వివరించడంతో పాటు,యూరియా సరఫరా సజావుగా సాగేందుకు పరిపాలన పూర్తిస్థాయిలో సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు,ఏఇఓలు పాల్గొన్నారు.



# వార్నర్ విధ్వంసక సెంచరీ... కోహ్లీ సరసన ఆసీస్ స్టార్!

ఆస్ట్రేలియా మాజీ స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ మరోసారి తన విధ్వంసక బ్యాటింగ్తో చెలరేగాడు. బిగ్ బాష్ లీగ్ (దీదీూ)లో భాగంగా హొబర్ట్ హరికేన్స్తో జరిగిన మ్యాచ్లో సిడ్నీ థండర్ తరపున ఆడుతూ అద్భుత శతకం సాధించాడు. ఈ సెంచరీతో టీ20 ఫార్మాట్లో అత్యధిక శతకాలు చేసిన ఆటగాళ్ల జాబితాలో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సరసన చేరాడు. అయితే, వార్నర్ అద్భుత పోరాటం వృథా అయింది. హొబర్ట్ హరికేన్స్ చేతిలో సిడ్నీ థండర్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.నిన్నఅబశ్రీశ్రీ జరిగిన ఈ మ్యాచ్లో వార్నర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 65 బంతుల్లోనే 11 ఫోర్లు, 9 భారీ సిక్సర్లతో 130 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ బీబీఎల్ సీజన్లో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు కావడం విశేషం. ఈ శతకంతో టీ20 క్రికెట్లో వార్నర్ సెంచరీల సంఖ్య 9కి చేరింది. ఫలితంగా 9 శఅబశ్రీశ్రీతఅబశ్రీశ్రీకాలు చేసిన విరాట్ కోహ్లీ సరసన నిలిచాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ (22), బాబర్ అజామ్ (11) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు.

# లోడింగ్‌లో రాజు... వసూళ్లలో రారాజు

- పూసుకుపల్లి పార్ట్ 2, 1600 వసూళ్లలో మెరుపు.
- లారీకి బట్టి రేటు, 1500 నుండి 1600 వరకు, వసూళ్లు.
- అదనంగా డబ్బులు ఇస్తున్నాం, కాంటా పైసలు ఇవ్వం, డ్రైవర్లు ఫైర్.
- 27 రోజుల్లో,2259 లారీలు లోడింగ్, ఒకే రోజు 149,
- 3000 వసూలు చేసిన పానం, ఆగే పరిస్థితి లేదు, టి జి ఎం డి సి కి కీలుబొమ్మలా చేసి వసూళ్లు.
- వసూళ్లు తగ్గితే, టీజీఎండిసి కు రేటు తగ్గింది, లారీ కు 250 మాత్రమే.
- భూగర్భ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి, ఆదేశాలు డోర్ కేర్.








**మహాదేవపూర్, జనవరి 4 (నిజం న్యూస్)**

పుసుక్ పల్లి పార్ట్ 2, ఇసుక రాజ్యంలో ఈ పేరు అక్రమ వసూళ్ల ఘూట్కా బకెట్ తో అదనపు ఇసుక రవాణాలో మారుమోగింది, కానీ అప్పుడు పుసుకుపల్లి ఒకటి, ఇప్పుడు పార్ట్ 2, గా మారింది. పేరు మారిన వసూళ్ల మరియు లారీల్లో ఇసుక రవాణా, చేయడంలో మాత్రం నాటి నుండి నేటి వరకు, ముందంజలోనే ఉంది ప్రస్తుత పుసుపల్లి పార్ట్ 2 ఇసుక క్వారీ. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాలేశ్వరం పరిధిలో నిర్వహించబడుతున్న పుసుపల్లి పార్ట్ 2, ఇసుక క్వారీ గత నెల 3 వ తేదీన ప్రారంభం కావడం జరిగింది, 45 ఇసుక లారీల లోడింగ్ తో ప్రారంభమై రెండు రోజులకే 100కు పైచిలుకు లారీల్లో ఇసుక రవాణా కొరకు లారీలు బుక్ కావడం ఆశ్చర్యం, ఎందుకంటే గతంలో పుసుక్కుపల్లి ఒకటి పేరుతో కొనసాగిన ఈ ఇసుక క్వారీ, నేటికీ 27 రోజులుగా ఇసుక రవాణా చేస్తుంది, డిసెంబర్ 28 వరకు 3500 అదనపు వసూళ్లు కొనసాగించిన ఈ ఇసుక క్వారీ, ప్రస్తుతం, 15 నుండి 1600 వరకు, ప్రతి లారీ చొప్పున వసూలు చేయడం, కాంట్రాక్టర్ సిబ్బంది మెరుపు తీగల వచ్చి, వసూళ్లు చేసుకుని కంటికి కనబడకుండా, అదనపు వసూళ్లతో సొమ్ము చేసుకుంటున్నాడు కాంట్రాక్టర్.

### లారీకి బట్టి రేటు, 1500 నుండి 1600 వరకు, వసూళ్లు..

పుసుపల్లి పార్ట్ 2 పేరుతో నిర్వహించబడుతున్న ఇసుక క్వారీ ఇసుక లారీల లోడింగ్ లో రాజు అయినప్పటికీ, వసూళ్లలో రారాజుగా కొనసాగుతుంది. ఈ క్వారీకి వచ్చే పెద్ద లారీలు రావడం కూడా, గతం నుండి కొనసాగుతుంది, అదనపు ఇసుక, లారీ డ్రైవర్లకు చూసి ఒక ఒక రేటు ఫిక్స్ చేసే, ఈ క్వారీ కాంట్రాక్టర్ తన తెలివిని నాటి నుండి నేటి వరకు కొనసాగించడం జరుగుతుంది,తాజా గా శనివారం రోజు కూడా కొందరు లారీ డ్రైవర్ల నుండి, 1500 మరికొందరి నుండి 1600 వసూళ్లు చేయడం జరిగిందని డ్రైవర్లు చెప్పారు. మరోవైపు కాంట్రాక్టర్ గత మూడు రోజులు తన తెలివిని ఉపయోగిస్తూ, కేవలం అదునపు వసూళ్ల పేరుతో 1500 రూపాయలు, వాటిలో లోడింగ్ చార్జింగ్ 1000,200, లోడింగ్ కొరకు,300,కాంట, అని చెప్పి వసూలు చేయడం జరిగింది. తిరిగి ప్రైవేట్ కాంటా వద్ద, 200 అడగడంతో, ఇసుక క్వారీ కాంట్రాక్టర్ తథంగం అంతా బయటపడింది, డ్రైవర్ల వ్యవహారాన్ని బట్టి రేటు నిర్ణయించడం, మేము అదనంగా డబ్బు ఇవ్వమని, చెప్పినప్పటికీ తమ దగ్గర 15 నుండి 1600 తీసుకొని, లోడింగ్ చేయడం జరిగిందని, కాంటాక్ట్ పైసలు ఇచ్చే ప్రసక్తి లేదని, గొడవకు దిగడం జరిగింది డ్రైవర్లు. డ్రైవర్ల గొడవను చూసి అక్కడ ఉన్న టీజీఎండిసి సిబ్బంది, కంటైనర్ నుండి బయటికి వెళ్లి చెవులకు ఫోన్లు పెట్టి తెలియనట్టుగా వివరించడం జరిగింది.

### 27 రోజుల్లో,2259 లారీలు లోడింగ్, ఒకే రోజు 149...

ఉసుక్ పల్లి పేరుతో నిర్వహించబడే ఈ సుఖ క్వారీ, అక్రమ వసూళ్లలో గతం నుండి, వసూళ్లలో రారాజుగా కొనసాగుతున్న క్రమంలో, తాజాగా కాంట్రాక్టర్ అదె పద్ధతిని కొనసాగిస్తూ, వసూళ్ల పరంపర మరింత రెట్టింపుతో, సొమ్ము చేసుకోవడం జరుగుతుంది. పుసుక్ పల్లి పార్ట్ 2 పేరుతో డిసెంబర్ 3న ప్రారంభమైన ఇసుక క్వారీ, జనవరి 4 నాటికి 27 రోజుల్లో, 2259 ఇసుక లారీలు రవాణా చేసింది. 40 లారీల నుండి ప్రారంభమై ఉన్న ఈ క్వారీ, ఒకే రోజు 149 అత్యధిక లారీల్లో ఇసుక రవాణా చేసింది. అప్పుడు 3500 చొప్పున వసూలు, కొనసాగించి, లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంది. నాటినుండి నేటి వరకు టీజీఎండిసి ఇక్కడ కీలుబొమ్మే, ఇక ప్రస్తుతం మాత్రం, కాగితాలు అందించడంలో, కాంట్రాక్టర్ మరియు గుమస్తాల కనుసైగల్లో, టీజీఎండిసి సిబ్బంది మరియు శాఖ పనిచేస్తుంది. 3500 వసూలు చేసిన, ప్రాణం లక్షల రూపాలు అదనపు వసూళ్లతో దోచుకున్న, కాంట్రాక్టర్ చార్జీలు లేకుండా ఎలా లోడింగ్ ఇలా లోడింగ్ నిర్వహించడం సాధ్యమవుతుంది. అందుకే ప్రస్తుతం 15 నుండి 1600 రూపాయలు వసూలు చేయడం జరుగుతుంది.

### వసూళ్లు తగ్గితే, టీజీఎండిసి కు రేటు తగ్గింది, లారీ కు 250 మాత్రమే....

ప్రిన్సిపల్ సెక్రెటరీ చెప్పినా కూడా టీజీఎండిసి వస్తువులకు ఎందుకు సహకరిస్తుంది, దాని వెనుక దాగి ఉన్న రహస్యం ఏమిటి అంటే, పుసుక్ పల్లి పార్ట్ 2, డ్రైవర్ల షార్ప్ నెస్ నువ్వు పట్టి వసూళ్లు చేయడం, అమాయక డ్రైవర్ ఉంటే 1600, కొంచెం తెలివి ప్రయత్నిస్తే 1500, ఇలా ఇవ్వడం జరుగుతుందని డ్రైవర్లు స్పష్టంగా చెప్పడం జరిగింది. మరోవైపు కాంటా ఫ్రీ అని చెప్పి, డ్రైవర్ల అబద్ధం నుండి వసూళ్లు చేసి, లారీలు లోడింగ్ అయిన తర్వాత తమకు సంబంధం లేదని, ప్రైవేట్ కాంత పైసలు ఇవ్వాల్సిందే అని చెప్పడం, అక్రమ వసూళ్లలో ఒక లాజిక్. ఇంత దౌర్జన్యం కొనసాగుతున్న ఈ క్వారీ వద్ద టీజీఎండిసి శాఖ సిబ్బంది, నిశ్శబ్దం వెనుక కూడా ఒక రహస్యం ఉంది, అదే 250, ఈ క్వారీలో ఎన్ని లారీలు లోడ్ అయిన, ఎంత అదనపు వసూళ్లు చేసిన కాంట్రాక్టర్ లారీ డ్రైవర్లకు ఏమి చెప్పేది ఉండదు, 250 చొప్పున, ప్రతిరోజు 25 వేల నుండి 35 వేల వరకు, సిబ్బంది టీజీఎండిసి కు ఇవ్వడం జరుగుతుందని, వారం రోజుల క్రింద ఇక్కడ రేటు వేరే ఉండేదని, వసూళ్లలో రేటు తగ్గితే, ప్రస్తుతం 250 తో టీజీఎండిసి సైలెంట్ కావడం జరుగుతుందని, చెప్పుకొచ్చారు కొందరు లారీ డ్రైవర్. భూగర్భ జల శాఖ ముఖ్య కార్యదర్శి, ఆదేశాలకు టీజీఎండిసి, డోంట్ కేర్ అంటూ వసూళ్లను మాత్రం కొనసాగించడం ఆశ్చర్యం. లోడింగ్ కు వచ్చే లారీలు చట్టపరంగా ఉన్నప్పటికీ వారి వద్ద నుండి అక్రమ వసూళ్లకు చెక్ పెట్టాలని ఆదేశించినప్పటికీ, కాంట్రాక్టర్ మరియు టీజీఎండిసి, కుమ్మక్కై ముఖ్య కార్యదర్శి శ్రీధర్ ఆదేశాలకు, పక్కకు పెట్టి వసూళ్ల పర్వాన్ని కొనసాగించడం,ఎంత దురదృష్టకరం, అక్రమ వసూళ్లకు కాంట్రాక్టర్ తో చేతులు కలిపి, శాఖ మరియు ఉన్నత అధికారి ఆదేశాలను లెక్క చేయకపోవడం, అక్రమ సొమ్ముకు ఎంత బానిస గా టీజీఎండిసి మారింది అనేది స్పష్టంగా కనబడుతుంది. పుసుక్ పల్లి పార్ట్ 2 అక్రమ వసూళ్లపై, టీజీఎండిసి అధికారులు మరియు సిబ్బందిపై, భూగర్భ జల ముఖ్య కార్యదర్శి శ్రీధర్ తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం ఉంది

## ప్రపంచానికి ఆదర్శం కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో సిపిఎం భూ పోరాట కేంద్రానికి సీతారాం ఏచూరి పేరు నామకరణ

- సిపిఎం భూ పోరాట కేంద్రానికి సీతారాం ఏచూరి పేరు నామకరణ
- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్, 04,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)ప్రపంచం గర్వించదగ్గ ఉద్యమ నేత కమ్యూనిస్టు నాయకుడు సీతారాం ఏచూరి అన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కురవి రోడ్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, నిరుపేదలు వేసుకున్నటువంటి భూ పోరాట కేంద్రానికి సిపిఎం పార్టీ, జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి పేరు ఈరోజు పెట్టడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసినటువంటి సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాధులు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశం గర్వపడే నేత సీతారాం ఏచూరి అలాంటి మహనీయుని పేరు, ఎన్నో త్యాగాలు ఉద్యమాలు చేసి సాధించుకున్నటువంటి, ఈ కాలనీకి అలాంటి త్యాగనీయుని పేరు పెట్టుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు, ఈ భూ పోరాట కేంద్రం నాడు రజాకార్ల మీద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎలా అయితే నిర్వహించారో, అదే స్ఫూర్తి తోటి భూ బకాసురులు, భూ కబ్జాదారుల నుండి, ఎర్ర జెండా పక్షన, పేద బడుగు బలహీన వర్గాలు, పోరాటాలను నిర్వహించి, ఉద్యమ ఊపిరిగా పోరాటాలు సాధించుకోవడం జరిగిందని, ఎన్ని నిర్బంధాలు చేసిన, కబ్జాదారుల నుంచి, ప్రభుత్వం నుండి, నిర్బంధాలు, ఎదురోడి నిలిచి మనం నైతిక విజయం సాధించామని, సాధుల శ్రీనివాస్ అన్నారు, మనము ఈరోజు, గొప్ప కమ్యూనిస్టు నేత, త్యాగశీలి, విద్యావేత్త అయినటువంటి, సీతారాం ఏచూరి, పేరు మన కాలనీకి నామకరణం చేసుకుంటానంటే, మనం ఎంతో గర్వించవలసిన విషయం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్వీణ్యం చేయడం కోసం, ఇండియన్ కూటమి లో ప్రధాన బాధ్యత వహిస్తూ దేశంలో 400 సీట్లు సాధిస్తానని పగటి బాలు బంధిన మోడీ నడ్డి విరించి ఇద్దరు రెండు రాష్ట్రాలలో కాళ్లు పట్టుకొని దేశంలో అధికారం కి రావడానికి దిగజారడానికి ముఖ్యపాత్ర వహించినటువంటి వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి దేశంలో ఇండియా కూటమి గణనీయమైన స్థానాల్లో ప్రధాన పాత్ర వహించిన వ్యక్తి ప్రపంచం మొత్తం సీతారాం ఏచూరి ఉపన్యాసానికి ముద్దుల పేద బడవు బలహీన వర్గాల ప్రజానీకం కోసం ప్రతినిత్యం అన్వేషించిన మహనీయుని పేరు మన కాలనీ పెట్టుకోవడం గర్వకారణం అని అన్నారు కావున మన కాలనీ సీతారాం ఏచూరి కాలనీని ఆదర్శనీయమైన కమ్యూనిస్టు ఉద్యమానికి, కేంద్రంగా ఉండాలని పిలుపునిచ్చారు, రాబోయే రోజుల్లో ఇండ్లు లేని నీరు పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇంటి పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం పై మరింత పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు లేని వెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ భూములను గుర్తించి ఇండ్లు లేని నీరు పేదలకు ఇండ్లు వేపించి ఇంటి జాగా దక్కేవరకు పోరాటాలు చేస్తామని డిమాండ్ చేసారు...ఈ కార్యక్రమంలో, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, గుడిగంటి రాజన్న, ఆకుల రాజు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రావుల రాజు, చీపిరి యాకన్న, చాగంటి భాగ్యమ్మ ఎండి రజాక్, యమగాని వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, బానోత్ వెంకన్న, గౌని వెంకన్న, వీరిని సుధాకర్, లాలయ్య, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## శివనగర్ మీసేవ కేంద్రంలో కిలా వరంగల్ ఎమ్మార్వో ఆఫీస్

**తాసిల్దార్ ఎండి ఇక్బాల్**



కిలా వరంగల్ పోర్టు రోడ్డులో ఉన్న కీల వరంగల్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని శివానగర్లోని మున్సిపల్ మీసేవ కేంద్రంపై అంతస్తులోకి మార్చుతున్నట్లు కిలా వరంగల్ తాసిల్దార్ ఎండి ఇక్బాల్ తెలిపారు. కార్యాలయం మార్పునకు సంబంధించిన పనులను అయినా పరిశీలించారు సోమవారం నుంచి పూర్తిస్థాయి సేవలో ఇక్కడ నుంచి అందిస్తామన్నారు కిల వరంగల్ మండల ప్రజలు రైతులు కార్యాలయ మార్పునకు సహకరించాలని కిలా వరంగల్ మండల తాసిల్దార్ ఎండి ఇక్బాల్ మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది

## సెక్యూరిటీ గార్డు లపై దాడి చేసిన డ్రగ్స్, గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలి..

- సెక్యూరిటీ గార్డు లకు భద్రత కల్పించాలి..
-లి సేఫ్టీ టూల్స్ అందించాలి





రామగుండం జనవరి 4,( నిజం న్యూస్)డ్రగ్స్,గంజాయి మాఫియా ను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
దాడుల్లో గాయపడ్డ ప్రైవేటు సెక్యూరిటీ గార్డు కు మెరుగైన వైద్యం అందించాలి.
సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లపై దాడి చేసిన,డ్రగ్స్ గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని,దాడికి గురైనా సెక్యూరిటీ సిబ్బంది కి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన సింగరేణి ఏరియా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న సెక్యూరిటీ గార్డులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...శనివారం స్థానిక సి.ఎస్.పి వన్ వద్ద కొంతమంది డ్రగ్స్, గంజాయి మూకలు తచ్చాడుతుండగా వారిని వెళ్ళగొట్టేందుకు అక్కడికి వెళ్ళిన సెక్యూరిటీ సిబ్బంది పై దాడికి పాల్పడడంతో వారు తీవ్రంగా గాయపడ్డారని ఆయన పేర్కొన్నారు.సింగరేణి యాజమాన్యం ఇద్దరు పని చేసే చోట ఒక్కరితో పని చేయించడం వల్ల వారు పని చేస్తున్న చోట సరైన రక్షణ లేదని,డ్రగ్స్ గంజాయి మూకల వల్ల సెక్యూరిటీ గార్డు లు దాడులకు గురవుతున్నారని,రక్షణ టూల్స్ అందించడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సెక్యూరిటీ గార్డు ల సంఖ్య ను పెంచాలని,రక్షణ టూల్స్ అందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా గనులు,డిపార్ట్మెంట్ ల సమీప ప్రాంతాల్లో సంచరిస్తూ సెక్యూరిటి గార్డు లపై దాడులకు పాల్పడుతున్న డ్రగ్స్, గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మునిసిపాలిటీ అభివృద్ధి సాధ్యం

**-తొర్రూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి**

తొర్రూరు జనవరి 04(నిజం చెప్పుతాం)కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్ అన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని 14వ వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని, అర్హులకు సంక్షమ పథకాలు అందలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తొర్రూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు,తెల్ల రేషన్ కార్డులు అందించడం జరిగిందని, రెండో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు.త్వరలో పేదలను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాడని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు కోట్లాది రూపాయలు మంజూరు చేసి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి,నాయకులు గుండాల నరసయ్య, జలకం శ్రీనివాస్, నర్మ్కటి గజానంద్, దొంగరి రేవతి శంకర్,బిజ్జాల అనిల్, పనికర రమేష్,కుషాల్,ముద్దసాని సురేష్,వెలుగు మహేశ్వరి,గూడెల్లి రామచంద్రయ్య,అమల, పుట్ట శ్రీలత,మనోహర్,మహేష్ యాదవ్,రమేష్,కుమార్ యాదవ్, నడిగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ - ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

**- మహిళలు సంఘం- వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులు**

నేరడిగొండ జనవరి 04 ( నిజం న్యూస్, ప్రతినిధి ) అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామం లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవిని ఈరోజు గ్రామంలో గల బాలవికాస వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులు చైర్మన్ అలకంటి శ్రీనివాస్, క్యాషియర్ బిక్క రాకేష్, కమిటీ సభ్యులు పుష్ప గుచ్చలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో గల పొదుపు సంఘం సరస్వతి గ్రామ సంఘం అధ్యక్షురాలు చిన్న సంఘాల అధ్యక్షురాలు క్లస్టర్ కోఆర్డినేటర్ కవిత, వి ఓ ఏ,అగ్గిమల్ల లక్ష్మణ్ పొదుపు సంఘాల మహిళలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.